
# నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శనివారం 8, జూన్ 2024 | 16 పేజీలు

## విత్తనాల కొరత సృష్టిస్తే బాధ్యులపై చర్యలు తప్పవు



జిల్లా కలెక్టర్ హనుమంత కే.జెండగే

8లో...

# పట్టభద్రుల ఎమ్మెల్సీగా మల్లన్న

# ఘన విజయం

- 18,500 ఓట్ల మెజారిటీతో బీఆర్ఎస్ అభ్యర్థిపై తీన్మార్ మల్లన్న విజయకేతనం
- 49 మంది ఎలిమినేషన్
- రెండవ ప్రాధాన్యతలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పోటాపోటీ
- అంతిమంగా కాంగ్రెస్ విజయం

**నల్లగొండ అర్బన్ ప్రభాత వార్త :** నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు నల్లగొండలోని దుప్పలపల్లి గిడ్డంగులు మూడవరోజు కొనసాగింది. మొదటి ప్రాధాన్యతా ఓట్లలో ఫలితం తేలకపోవడంతో రెండో ప్రాధాన్యతా ఓట్లను లెక్కించారు. ఇందులో భాగంగా ఎలిమినేషన్ ప్రక్రియ కొనసాగింది. కాగా 48 మంది ఎలిమినేట్ అయ్యారు. కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు టిఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి మధ్య నువ్వా నేనా అన్నట్టు పోటీ వచ్చింది. గత మూడు రోజుల నుండి ఉత్కంఠ భరితపోరులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న విజయకేతనం ఎగురవేశారు. తీన్మార్ మల్లన్న విజయానికి అవసరమైన కోటా రాకపోవడంతో 49వ ఎలిమినేషన్ లో భాగంగా టిఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి ఓట్ల లెక్కింపులో రెండవ ప్రాధాన్యత ఓట్లలో కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న 18,500 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు.



2లో..





16లో...

## గ్రాడ్యుయేట్స్ ఘనకార్యం

ష్టష్ట్రి జ్ఞ్ష'్కా÷బేీ÷్వె
25,824 ÷లీఇ÷జ్ఞు్ఞఇ÷
జ్ఞ్ష'్కా÷బేీ÷్ణ్ణ ్ణజీల్కి÷
క్ష్మియూ'చిజ్ఞ్ణక్లీ
క్ష్మీ్ఝ్బ్ల్క్య÷

ప్రభాతవార్త, సూర్యాపేట: ప్రజాస్వామ్యంలో ఓటు ఎంతో విలువైనది. సమర్ధవంతమైన ప్రభుత్వాలు, వ్యక్తులు ఎన్నిక కావాలంటే ఓటు ప్రధాన భూమిక వహిస్తుంది. అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారతదేశంలో పార్లమెంటరీ తరహా ప్రభుత్వ విధానము అమలు జరుగుతుంది. ఈ విధానంలో ఎన్నికల్లో ఓటు వజ్రాయుధం లాంటిది.

## అక్రమార్కుల గుండెల్లో

# పరిగెడుతున్న రైళ్ళు

వార్త ఎఫెక్ట్





వార్త

తవ్విన కొద్ది చెరువుల ఆక్రమణలు

**భువనగిరి, ప్రభాతవార్త :** జిల్లాలో చెరువు, కుంట శిఖం భూములను రియలేస్టేట్ గుప్పిట్లో బందీ అయిన భూములపై ప్రభాతవార్త ఇటీవల వరుస కథనాలతో వెలుగులోకి తెచ్చింది.

16లో...

- ఇరిగేషన్ శాఖను కుదిపేసిన వార్త కథనాలు
- అక్రమార్కులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఇరిగేషన్ ఎస్ఈ ఆదేశం
- రంగంలోకి దిగనున్న అధికార యంత్రాంగం

# పట్టభద్రుల ఎమ్మెల్సీగా మల్లన్న ఘన విజయం





(మొదటి పేజీ తరువాయి..)

రెండో ప్రాధాన్యత ఓట్ల లెక్కింపులో ఇప్పటివరకూ 48 మంది అభ్యర్థులను ఎలిమినేట్ చేశారు. 48 మంది అభ్యర్థుల్లో కాంగ్రెస్, భారాస అభ్యర్థులకు పోటాపోటీగా ఓట్లు షేర్ అవుతున్నాయి. భాజపా అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి ఎలిమినేషన్ ప్రక్రియ పూర్తయిన తర్వాత కాంగ్రెస్ (తీన్మార్ మల్లన్న)కు 1,23,709, భారాస (రాకేశ్ రెడ్డి)కు 1,04,846 ఓట్లు వచ్చాయి. ప్రస్తుతం తీన్మార్ మల్లన్న 19వేల ఓట్ల ఆధిక్యంలో కొనసాగుతున్నారు. భాజపా, స్వతంత్ర అభ్యర్థి అశోక్ ఎలిమినేషన్ తర్వాత కూడా మల్లన్న ఆధిక్యంలో ఉండటంతో గెలుపు ఖాయమనే అంచనాలు ఊపందుకున్నాయి. 1,55,095 కోటా విజేతను నిర్ణయించేందుకు రెండో ప్రాధాన్యత ఓట్ల లెక్కింపును గురువారం రాత్రి ప్రారంభించిన సంగతి తెలిసిందే. రెండో ప్రాధాన్యత ఓట్ల లెక్కింపులో ఒక్కరొక్కరుగా ఎలిమినేషన్ అవుతూ వచ్చారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థుల మధ్య పోటాపోటీ కొనసాగింది. కౌంటింగ్‌లో ఎలాంటి పొరపాట్లు చోటు చేసుకోకుండా కలెక్టర్ దాసరి హరిచందన అధికారులు తగిన చర్యలు తీసుకున్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి ఆర్ఓపై చేసిన ఆరోపణల నేపథ్యంలో రెండో ప్రాధాన్యత ఓట్ల లెక్కింపులో మరింత జాగ్రత్త పడ్డారు. 52 మంది అభ్యర్థులు పోటీ చేసిన సంగతి తెలిసిందే. 42 మంది అభ్యర్థులను ఎలిమినేషన్ చేసినప్పుడు కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు 896 ఓట్లు, బీఆర్ఎస్ అభ్యర్థి రాకేష్ రెడ్డికి 598 ఓట్లు, బీజేపీ అబ్యర్థి ప్రేమేందర్ రెడ్డికి 399 ఓట్లు, స్వతంత్ర అభ్యర్థి పాలకూరి అశోక్‌కు 218 ఓట్లు వచ్చాయి. 42 మంది ఎలిమినేషన్ అయినప్పుడు తీన్మార్ మల్లన్న 18,863 ఓట్ల మెజార్టీతో ఉన్నారు. అప్పుడు మల్లన్న గెలుపు కోట 31,386 ఓట్లుగా నిర్ణయించుకున్నారు. 47 మంది ఎలిమినేషన్ అయిన తర్వాత రెండవ ప్రాధాన్యతలో కాంగ్రెస్‌కు 1489 ఓట్లు, బీఆర్ఎస్‌కు 848 ఓట్లు, బీజేపీకి 385 ఓట్లు, స్వతంత్ర అభ్యర్థి అశోక్‌కు 599 ఓట్లు లభించాయి. కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు 19,375 ఓట్ల మెజార్టీ లభించింది. మొత్తం ఓట్లు కాంగ్రెస్‌కు 1,24,899, బీఆర్ఎస్‌కు 1,05,524 ఓట్లు వచ్చాయి. బీజేపీకి 43,956 ఓట్లు రాగా స్వతంత్ర అభ్యర్థి అశోక్‌కు 30,461 ఓట్లు వచ్చాయి. రాత్రి 9 గంటల వరకు 47 మందిని ఎలిమినేషన్ చేయగా తీన్మార్ మల్లన్న 19,375 ఓట్ల మెజార్టీతో ఉన్నారు. గెలుపు కోట చేరుకునేంతవరకు ఓట్ల లెక్కింపు చేయనున్నారు. మల్లన్న గెలుపు లాంఛనం అంటున్నారు. దాదాపు తీన్మార్ గెలుపు ఖాయం కావడంతో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సంబరాలకు సిద్ధమయ్యారు. తీన్మార్ మల్లన్న గెలుపు లాంఛనం కావడంతో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు.








# గ్రాడ్యుయేట్స్ ఘనకార్యం

(మొదటి పేజీ తరువాయి..)

ప్రజాస్వామ్య విజయం, సమర్థవంతమైన ప్రభుత్వాల ఏర్పాటు ఓటు పైనే ఆధారపడి ఉంటుంది. ఐదు సంవత్సరాలకోసారి ఎన్నికలు జరుగుతాయి. రాజ్యసభ, శాసన మండలానికి ఆరు సంవత్సరాలకోసారి ఎన్నికలు నిర్వహిస్తారు. ఈ క్రమంలో అర్హులంతా ఓటు హక్కును పొందుతారు. తమకు ఇష్టమైన వ్యక్తులకు ఓటు వేసేందుకు మొగ్గు చూపుతారు. 2023 నవంబర్‌లో జరిగిన శాసనసభ, 2024 మేలో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో పోలింగ్ శాతాన్ని పెంచేందుకు ఒకవైపు అధికారులు మరోవైపు నాయకులు ఎంతగానో కృషి చేశారు. ఓటు ప్రాధాన్యతపై ఓటర్లకు చైతన్యం కలిగించేలా కార్యక్రమాలు సైతం నిర్వహించారు. వృద్ధులు, దివ్యాంగులు ఇంటి నుంచి ఓటు వేసుకునే అవకాశాన్ని కూడా కల్పించారు. మొదటిసారిగా ఇంటి నుంచి ఓటు వేసే అవకాశం కేంద్ర ఎన్నికల సంఘం కల్పించడంతో ఎంతోమంది వృద్ధులు దివ్యాంగులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ శాతాన్ని పెంచేందుకు అర్హులంతా ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఎన్నికల సంఘం అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నప్పటికీ కొందరు ఓటు హక్కును సక్రమమైన మార్గంలో వినియోగించుకోవడంతో ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు నష్టపోయే ప్రమాదము ఏర్పడుతుంది. ఈ నేపథ్యంలో మే 27న నల్లగొండ, ఖమ్మం, వరంగల్ ఎమ్మెల్సీ పట్టభద్రుల నియోజకవర్గ ఉప ఎన్నిక పోలింగ్ జరిగింది. జూన్ 5న నల్లగొండలో అధికారులు కౌంటింగ్‌ను ప్రారంభించారు. మొదటి ప్రాధాన్యత ఓట్లను నాలుగు రౌండ్లు లెక్కించారు. 25,824 ఓట్లు చల్లనివిగా అధికారులు నిర్ణయించారు. 3,36,013 ఓట్లు పోల్ కాగా అందులో 25,824 ఓట్లు చల్ల కుండా పోయాయి. చల్లని ఓట్ల సంఖ్య ఐదవ స్థానంలో నిలవడం ఎన్నికల్లో పోటీ చేసిన 52 మంది అభ్యర్థులకు ఆశ్చర్యానికి గురి చేసింది. చదువుకున్న గ్రాడ్యుయేట్స్ సైతము ఓటును సక్రమంగా వినియోగించుకోక పోవడంపై అభ్యర్థులు విస్మయాన్ని వ్యక్తం చేశారు. దీంతో అభ్యర్థులు టెన్షన్‌కు గురయ్యారు. వారి గెలుపు ఓటములపై ప్రభావము చూపుతుండడంతో ఏమి పాలు పోనీ స్థితిలో ఉండిపోయారు. కొందరు గ్రాడ్యుయేట్స్ బ్యాలెట్ పేపర్‌పై ఏమి రాయకుండానే బాక్సుల్లో వేశారు. మరికొందరు నంబర్ వేయకుండా రైట్ కొట్టారు. కొందరు సంతకాలు చేయగా ఇంకొందరు ఐలవ్యూ అని రాశారు. జై మల్లన్న, జై కాంగ్రెస్ అంటూ బ్యాలెట్ పేపర్లపై రాయడాన్ని ఒకవైపు ఏజెంట్లు మరోవైపు కౌంటింగ్ అధికారులు గుర్తించారు. జై రాకేష్ రెడ్డి అంటూ నంబర్లు వేయకుండా వదిలేశారు. ఈ విషయం అభ్యర్థుల్లో చర్చనీయాంశమైంది. డిగ్రీ చదువుకున్న వారికి అవగాహన ఉన్నప్పటికీ నిర్లక్ష్యంగా వ్యవహరించాలనేది చోటు చేసుకున్న పరిణామాలు స్పష్టం చేస్తున్నాయి. ఒక విధంగా ఓటును దుర్వినియోగం చేశారనడంలో సందేహం లేదు. ఎక్కువ సంఖ్యలో చల్లని ఓట్లు నమోదు కావడం అభ్యర్థులను నిరాశకు గురి చేసింది. ప్రజాస్వామ్యం విజయవంతానికి నడుం బిగించాల్సిన గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటు హక్కును వినియోగించుకోవడంలో చూపిన నిర్లక్ష్యాన్ని విద్యావంతులు, మేధావులు, ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు తప్పుపడుతున్నారు.

## పంచాయతి కార్మికుల వేతనాలు చెల్లించాలి

కేసముద్రం, జూన్ 7, ప్రభాతవార్త

పంచాయతి కార్మికుల పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని సిఐటియు మండల కార్యదర్శి జల్లె జయరాజ్ డిమాండ్ చేసారు. ఈమేరకు శుక్రవారం కేసముద్రం మండల పరిషత్ కార్యాలయం ముందు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీలలో పని చేస్తున్న కార్మికులకు గత తొమ్మిది మాసాలుగా వేతనాలు రావడం లేదన్నారు. నిరుపేద కుటుంబాలకు చెందిన వారే కార్మికులుగా పని చేస్తున్నారని, వేతనాలు రాక పస్తులు ఉండాల్సిన పరిస్థితి ఉందని అన్నారు. గ్రామపంచాయతీలలో మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని తొలిగించాలని, నెలకు రూ.26వేల కనీస వేతనం చెల్లించాలని డిమాండ్ చేసారు. పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించకుంటూ పూర్తిగా కార్మికులు విధులను బహిష్కరిస్తారని స్పష్టం చేసారు. ఈమేరకు అధికారులకు వినతిపత్రం అందజేసారు. ఈ కార్యక్రమంలో పంచాయతి కార్మికుల యూనియన్ ప్రతినిధులు జాటోతు మంగీలాల్, గంధసిరి వెంకటేశ్వర్లు, వెంకన్న, అనిల్, లక్ష్మణ్, బాల్యా, శ్రీనివాస్, భాస్కర్, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.




## విత్తన దుకాణాలను తనిఖీ చేసిన జిల్లా వ్యవసాయాధికారి

గూడూరు, జూన్ 7, ప్రభాతవార్త

మండలంలోని పలు విత్తన దుకాణాలను జిల్లా వ్యవసాయాధికారి అభిమన్యు శుక్రవారం తనిఖీ చేసారు. ఈ సందర్భంగా ఆయా దుకాణాలలో ఉన్న విత్తనాల స్టాకును, రిజిష్టర్ల నిర్వహణను పరిశీలించారు. డీలర్లు విత్తనాలు కొనుగోలు చేసిన వివరాలను పరిశీలించారు. విత్తన చట్టానికి లోబడి మాత్రమే డీలర్లు విత్తనాలు విక్రయించాలని, వ్యవసాశశాఖ ఆదేశాలను పాటించాలని కోరారు. విత్తనాలు ఖరీదు చేసిన ప్రతి రైతుకు తప్పనిసరిగా రశీదు ఇవ్వాలని, దుకాణాల్లో ఉన్న స్టాకును సూచించే విధంగా స్టాకు బోర్డులను ప్రదర్శించాలని ఆదేశించారు. రైతువారీ రిజిష్టర్లను తప్పకుండా నిర్వ హించాల న్నారు. నిబంధనలను అతిక్రమించే డీలర్లపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయన వెంట మండల వ్యవసాయాధికారి ఆల్లె రాకేష్ ఉన్నారు.



## మట్టెవాడలో ఘనంగా పెద్దమ్మతల్లి పండుగ

గూడూరు, జూన్ 7, ప్రభాతవార్త

మండలంలోని మట్టెవాడ గ్రామంలో మూడు రోజులుగా ఘనంగా నిర్వహిస్తున్న పెద్దమ్మతల్లి వేడుకలు శుక్రవారం నాటితో ముగిసాయి. ప్రతి సంవత్సరం ఈ గ్రామంలో ఆదివాసీల ఆధ్వర్యంలో పెద్దమ్మతల్లి పండుగ జరుపుకోవడం ఆనవాయితీగా వస్తున్నది. ఇందులో భాగంగా ఈ సంవత్సరం కూడా పెద్దమ్మతల్లి పండుగను ఘనంగా నిర్వహించారు. చివరిరోజు అమ్మవారికి బోనాలు సమర్పించారు. గ్రామాన్ని పాడిపంటలతో చల్లంగా చూడాలని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ వేడుకల్లో మాజీ ఎంపిపి రేగ వెంకటేశ్వర్లు, బిజ్జ పొట్టయ్య, బిజ్జ నర్సయ్య, పూనెం లక్ష్మీనారాయణ, వాసం వీరస్వామి, రేగ వజ్జయ్య, ఈసం రమేష్ తదితరులు పాల్గొన్నారు



# ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి నిధులతో బోరు మోటార్ ప్రారంభం

సంస్థాన్‌నారాయణపురం, జూన్ 7 ప్రభాతవార్త

జుగ్రామీణ ప్రాంతల్లో తాగునీటి సమస్యలను పరిష్కరించేందుకు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి నిరంతరం పాటుపడుతూన్నడని పలువురు గిరిజన నాయకులు పేర్కొన్నారు. మండలంలోని వాచ్యతండా గ్రామంలో గిరిజనులు ఎదుర్కొంటున్న నీటి ఎద్దడి విషయాన్ని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా, వెంటనే స్పందించి తన నిధుల నుంచి బోరు మోటార్‌ను మంజూరు చేశారు. శుక్రవారం బోరుమోటార్ బిగించి గిరిజనులకు తాగునీటి సమస్యను పరిష్కరించడం జరిగింది. అడిగిన వెంటనే నిధులు మంజూరు చేసి తాగునీటి సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు. తమ అభ్యున్నతికి పాటుపడుతున్న రాజగోపాల్‌రెడ్డికి త్వరలో రాష్ట్ర మంత్రివర్గ విస్తరణలో స్థానం కల్పించాలని గిరిజనులు కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు వాంకుడోతు



సుధాకర్, గోట్య రాజు, రఘు, జగ్రం, యువజన కాంగ్రెస్ నాయకులు నాతి లక్ష్మణ్‌గౌడ్, శ్రీను, సురేష్ తదితరులున్నారు.

## నేరాలు-దారుణాలు

# విద్యుత్ షాక్‌కు గుర్రై గేదెలు మృతి

రామన్నపేట, జూన్7 ప్రభాతవార్త



మండల పరిధిలోని కొత్తగూడెం గ్రామానికి చెందిన రైతు చిల్లా వెంకటయ్యకు ఉన్న రెండు గేదెలు గురువారం రాత్రి మునిపంపుల గ్రామ శివారులో రైతులకు సంబందించిన ట్రాన్స్‌ఫార్మర్‌కు తగిలి అక్కడే మృతి చెందినట్లు బాధిత రైతు కన్నీరు మున్నీరవుతూ శుక్రవారం విలేకరులకు తెలిపాడు. చనిపోయిన గేదెల విలువ సుమారు రెండు లక్షలకు పైగా ఉంటుందని రోజువారి అవిచ్చే పాలతోనే తమ జీవనం కొనసాగుతు ందని, ప్రభుత్వం చొరవ తీసుకుని తమ కుటుంబాన్ని ఆదుకోవాలని రైతు వెంకటయ్య కోరాడు.

# స్వయం ఉపాధి అవకాశాలను మెరుగుపర్చుకోవాలి

: మున్సిపల్ చైర్మన్ రాజు

చౌటుప్పల్, జూన్ 7 ప్రభాతవార్త

ప్రభుత్వ ఉద్యోగాలకే కాకుండా స్థానిక వనరులను సద్వినియోగం చేసుకుంటూ స్వయం ఉపాధి అవకాశాలను మెరుగుపర్చుకోవాలని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. స్థానిక 14వ వార్డులో నూతనంగా ఏర్పాటు చేసిన ఎక్స్‌ప్రెస్ కార్ వాషింగ్ సెంటర్‌ను ఆయన శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వయం ఉపాధి అవకాశాలను మెరుగుపర్చుకుంటూ ఇతరులకు ఉపాధి కల్పించడం పట్ల ఆయన నిర్వాహకులు షేక్ మేరాజ్(మున్న), షేక్ మున్నాలను అభినందించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సందగళ్ల విజయ సతీష్‌గౌడ్,



ఎండి.బాబా షరీఫ్, బొడిగె బాలక్రిష్ణ, కాంగ్రెస్ నాయకులు సుర్వి నర్సింహాగౌడ్, ఆవుల ఏసు, ఎండి.పాషా, ఊడుగు శ్రీనివాస్‌గౌడ్, గోవిక వినయ్, బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, మునుకుంట్ల సత్యనారాయణ, ఆదిమూలం నందీశ్వర్ తదితరులున్నారు.

# అనుమానస్పద స్థితిలో వివాహిత మహిళ మృతి

దేవరకొండ, జూన్ 07, ప్రభాతవార్త:



పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో మురికి కాలువలో ఓ వివాహిత మహిళ అనుమానస్పద స్థితిలో మృతదేహం పడి ఉన్న ఘటన శుక్రవారం చోటుచేసుకుంది. కాగా మురికి కాలువలో పడి ఉన్న మృతదేహాన్ని చూసి స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు పరిశీలించి, మృతురాలు దుబ్బశోభ (45) నాంపల్లి మండలం సింగోటం గ్రామానికి చెందిన మహిళగా పోలీసులు గుర్తించారు. మతిస్థిమితం సరిగా లేకపోవడంతో రెండు రోజుల క్రితం ఇంటి నుంచి బయటకు వెళ్ళినట్లు సిఐ నరసింహులు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇన్‌చార్జ్‌ని కలిసిన నూతనంగా ఎన్నికైన ఎంపీలు

హాలియా, ప్రభాతవార్త, జూన్ 7:



తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్‌చార్జ్ దీపాదాస్ మున్షిని శుక్రవారం ఇటీవల నూతనంగా ఎంపీలుగా నల్లగొండ నుంచి గెలుపొందిన కుందూరు రఘువీర్‌రెడ్డి, భువనగిరి నుంచి ఎన్నికైన చామల కిరణ్‌కుమార్‌రెడ్డిలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా ఆమె ఇరువురు ఎంపీలను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. నల్లగొండ ఎంపీగా కుందూరు రఘువీర్‌రెడ్డి తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక మెజార్టీతో గెలుపొందడం, అదే విధంగా భారతదేశంలో గెలుపొందిన వారిలో మెజార్టీ పరంగా 7వ ఖణం నిలబెట్టుకోవడంతో ప్రత్యేకంగా వారిని అభినందించారు. వారి వెంట భువనగిరి ఇన్‌చార్జ్ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి తదితర నాయకులు ఉన్నారు.

# దేవరకొండ మున్సిపాలిటీలలో దొంగల బెడద

రాత్రి, పగలు లేకుండా ఇండ్లు లూటీ

ఒకే రోజు 16 తులాల బంగారం, రూ. 5లక్షల 60వేల నగదు, అరకిలో వెండి చోరీ

భయబ్రాంతులకు గురవుతున్న స్థానికులు

సంఘటన స్థలాన్ని పరిశీలించిన పోలీసులు



దేవరకొండ, జూన్ 07, ప్రభాతవార్త: దేవరకొండ మున్సిపాలిటీలలో దొంగల బెడదతో ప్రజలు ప్రతి రోజు ఆందోళనకు గురి అవుతున్నారు. మున్సిపాలిటీలో పలు వార్డుల్లో రాత్రి పగలు తేడా లేకుండా దొంగలు ప్రజల ఇండ్లను లూటీ చేస్తున్నారు. గురువారం అర్ధరాత్రి గాంధీనగర్ చెందిన కంది జగదీశ్వర్ ఇంట్లో చొరబడి 2తులాల బంగారం, అరకిలో



వెండి, రూ. 60వేలు ఎత్తుకెళ్లినట్లు స్థానికులు తెలిపారు. శుక్రవారం మున్సిపాలిటీలోనే కొండల్‌రావు నగర్‌లో మధ్యాహ్నం పట్టపగలు పక్కపక్కనే తాళం వేసి ఉన్న రెండు ఇండ్లలో తాళం పగులగొట్టి సింగం జ్ఞానేశ్వర్ ఇంటిలో 4తులాల బంగారం రూ. 2లక్షల నగదు, నూతన గంటి రామలింగం ఇంట్లో 10తులాల బంగారం, 3లక్షల నగదు దొంగలించారు. బీరువా తాళం పగులగొట్టి బీరువాలోని వస్తువులు చిందర వందరం చేసి ఇల్లంతా వెతుకుతున్నారు. ఒకే రోజు వరుసగా 3ఇండ్లల్లో చోరీ చేశారు. దీంతో స్థానిక ప్రజలు భయబ్రాంతులకు గురవుతున్నారు. పోలీసు దొంగలను మాత్రం ఇప్పటి వరకు గుర్తించకపోవడం గమనార్హం పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేశారు.

# మంత్రి పర్యటనను విజయవంతం చేయాలి

హాలియా, ప్రభాతవార్త, జూన్ 7:

నేడు శనివారం నాగార్జునసాగర్‌లో తెలంగాణ రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పర్యటనను విజయవంతం చేయాలని అనుముల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుకుందూరు వెంకటిరెడ్డి పిలుపునిచ్చారు. శనివారం నాగార్జునసాగర్‌లోని బుద్ధవనంలో మంత్రి జూపల్లి కృష్ణారావుతో పాటు మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి, సాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డిలు పాల్గొననున్నట్లు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,యువజన నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

కట్టంగూర్, జూన్ 7,ప్రభాతవార్త

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తోందని మండలంలోని కురుమర్తి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమణారావు పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని కురుమర్తిలో ఆ పాఠశాల ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా ఇంటింటి ప్రచారం నిర్వహించి ప్రభుత్వ పాఠశాలల్లో చదవాలని విజ్ఞప్తి చేశారు. ఈసందర్భంగా ప్రభుత్వ పాఠశాలల్లో లభిస్తున్న సౌకర్యాలు, వసతులు, విద్యార్థులు అందుతున్న ఉచిత పాఠ్యపుస్తకాలు,మధ్యాహ్నభోజనం, ఉచిత దుస్తులు వంటి అంశాలను వివరించారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచి బూరుగు శ్రీను, ఉపాధ్యాయులు సూదిని నర్సిరెడ్డి, శేఖర్, గ్రామస్తులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు. అదేవిధంగా మండలంలోని బొల్లేపల్లి, మునుకుంట్లతోపాటు మండలవ్యాప్తంగా బడిబాటను నిర్వహించారు.



# అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ల పట్టివేత

డిండి,జూన్ 7,ప్రభాతవార్త



అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు డిండి ఎస్ఐ రాజు తెలిపారు. ఈమేరకు ఎస్ఐ అందించిన వివరాల ప్రకారం డిండి ఎస్ఐ ఆధ్వర్యంలో పోలీసులు తనిఖీలు చేస్తుండగా అక్రమంగా ఇసుకను ట్రాక్టర్ల ద్వారా తరలిస్తుండగా పోలీసులు వలపన్ని పట్టుకున్నారు. ఈమేరకు ఇరువురి ట్రాక్టర్లపై కేసులు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.




# శంకుస్థాపనకే పరిమితం అయిన రోడ్డు నిర్మాణం

*నడిగూడెం,జూన్07,ప్రభాతవార్త :*

మండల కేంద్రమైన నడిగూడెం ప్రధాన రహదారి నుంచి కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయం వరకు సీసీ రోడ్డు నిర్మాణ పనులు శంకుస్థాపనకే పరిమితం అయ్యాయి. రోడ్డు అధ్వానంగా ఉండడంతో పాదాచారులు సైతం నడిచి వెళ్లలేని పరిస్థితి నెలకొంది. లోక్‌సభ ఎన్నికల నోటిఫికేషన్ జారీకు ముందు రోడ్డు శంకుస్థాపన పనులు ప్రారంభించారు. ఆ తరువాత నిర్మాణ పనులు చేపట్టలేదు. దీంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వర్షాలు కురిస్తే గుంతల్లో నీరు నిలబడి నడిచి వెళ్ళలేని పరిస్థితినెలకొంది. ఈ నెల 12న వేసవి సెలవుల అనంతరం పాఠశాలలను పునఃప్రారంభించనున్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, కేజీబీవీపాఠశాలకు సదరు రోడ్డు ద్వారా వెళ్ళాల్సి ఉంటుంది. ఈ లోపు సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టి పూర్తి గావించాలని పలువురు కోరుతున్నారు. సదరు రహదారి గుండా ఎంఈవో, తహసిల్దార్, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం వెలుగు కార్యాలయాలకు ప్రజలు వెళ్ళి వస్తుంటారు. రోడ్డు అధ్వానంగా ఉండడంతో ఇబ్బందులు పడుతున్నందున వెంటనే సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని కోరుతున్నారు.



## బడిబాటలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

-బడిబాటను ఆకస్మికంగా తనిఖీ చేసిన డీఈఓ అశోక్

*కోదాడ ప్రభాతవార్త:*



విద్యార్థుల నమోదే లక్ష్యంగా బడిబాటలో ఉపాధ్యాయులు భాగస్వాములు కావాలని సూర్యాపేట జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ అన్నారు. శుక్రవారం మున్సిపల్ పరిధిలోని శ్రీరంగాపురంలో బడిబాట కార్యక్రమాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉపాధ్యాయుల ద్వారా విద్యార్థుల నమోదును అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అమలయ్యే సంక్షేమ పథకాలపై తల్లిదండ్రులకు అవగాహన కలిపంచాలన్నారు. రోజువారీగా విద్యార్థుల నమోదు వివరాలను మండల విద్యాధికారి ద్వారా జిల్లా విద్యాశాఖ కార్యాలయానికి పంపాలన్నారు. బడిబాటలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అమ్మ ఆదర్శ కమిటీలు బడిబాట నమోదులో సహకారం అందించాలన్నారు. పాఠశాలలు పున: ప్రారంభమయ్యే నాటికి అమ్మ ఆదర్శ కమిటీల పనులు పూర్తి చేయాలన్నారు. పాఠ్య పుస్తకాలు విద్యార్థుల దుస్తులు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు భానుమతి, కళావతి తదితరలు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల ఇంటింటి ప్రచారం

*నడిగూడెం,జూన్07,ప్రభాతవార్త :*



బడిబాట కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రమైన నడిగూడెం, రత్నవరం, చెన్నకేశవాపురం, సిరిపురం తదితర గ్రామాలలో ఉపాధ్యాయులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బడిబాట ఫ్లెక్సీని చేతపట్టుకుని విద్యార్థుల ఇండ్లకు వెళ్ళారు. ప్రభుత్వ పాఠశాలల్లో చేరాలని, విద్యార్థులు, తల్లి దండ్రులను కోరారు. పాఠశాలల్లో చేరే విద్యార్థుల వివరాలను రిజిష్టర్‌లలో నమోదు చేశారు. రత్నవరం గ్రామంలో రాము, వెన్నెల దంపతుల కుమార్తెను పాఠశాలలో చేర్చుకున్నారు. అదేవిధంగా చెన్నకేశవాపురం గ్రామంలో ఉపాధ్యాయులు ఇంటింటి ప్రచారం చేపట్టారు. ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తయారు చేసేందుకు విద్యార్థులు పాఠశాలల్లో చేరాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చందులాల్, రాజు, శంకర్, నందిగామ రామారావు, శోభారాణి, స్వరూప, మేకలనాగరాజు, భాగ్యమ్మ, సైదమ్మ, నాగులు, ఉపేందర్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## టాస్క్ శిక్షణతో ఉద్యోగ ఉపాధి అవకాశాలు

*కోదాడ ప్రభాతవార్త:*



టాస్క్ శిక్షణతో బీటెక్ విద్యార్థులకు ఉద్యోగ ఉపాధి, అవకాశాలు కలుగుతాయని కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల అకాడమిక్ అడ్వైజర్ పోతుగంటి నాగేశ్వరరావు, డైరెక్టర్ డాక్టర్ సిహెచ్.నాగార్జున రావులు అన్నారు. శుక్రవారం కోదాడ కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో టాస్క్ శిక్షణా తరగతులను ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థుల్లో నైపుణ్యత కోసం కళాశాల యాజమాన్యం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తుందన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ గాంధీ మాట్లాడుతూ.. బిటెక్ విద్యార్థులకు పైథాన్, డిజాంగ్‌పై ప్రత్యేక శిక్షణ ఉన్నత లక్ష్యాల సాధనకు ఎంతో దోహదపడుతుందన్నారు. కళాశాల యాజమాన్యం కల్పిస్తున్న సదుపాయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. టాస్క్ ట్రైనర్ రాకేషన విద్యార్థులకు కార్యక్రమంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఓ కృష్ణారావు, హెచ్ఓడీలు అధ్యపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## తీన్మార్ మల్లన్న గెలుపు పట్ల హర్షం

*మునగాల ప్రభాతవార్త:*

కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపు పట్ల కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపుకు కృషి చేసిన పట్టభద్రులకు కృతజ్ఞతలు తెలిపారు. విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం తీన్మార్ మల్లన్న నిరంతరం కృషి చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కొప్పుల జైపాల్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు నల్లపాటి శ్రీనివాస్, కాసర్ల కోటేశ్వరావు, ఎలక నరేందర్ రెడ్డి, ఉప్పుల జానకి రెడ్డి, కొలిశెట్టి బుచ్చి పాపయ్య, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## నేడు కొత్తకొత్తూరు సబ్‌స్టేషన్ పరిధిలో కరెంట్ బంద్

*నేలకొండపల్లి, జూన్ 7 ప్రభాతవార్త:*



ఈ నెల 8వ తేదీన కొత్తకొత్తూరు విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో గల నేలకొండపల్లి, కొత్తకొత్తూరు, పాతకొత్తూరు, తిరుమలాపురం, పైనంపల్లి, బోదులబండ, అనంతనగర్, కొరట్లగూడెం గ్రామాలలో ఉదయం 8గంటల నుండి మధ్యాహ్నం 11గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయనున్నట్లు నేలకొండపల్లి విద్యుత్‌శాఖ ఏఇ కే.రామారావు శుక్రవారం స్థానిక విలేకరులకు తెలిపారు. విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మరమ్మత్తుల దృష్ట్యా విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఆయన చెప్పారు. అలాగే, నేలకొండపల్లి గ్రామం పరిధిలో విద్యుత్ తీగలకు తగిలే చెట్ల కొమ్మలను తొలగించనున్నట్లు ఆయన చెప్పారు. విద్యుత్ సరఫరాలో జరుగుతున్న అసౌకర్యాన్ని గమనించి విద్యుత్ వినియోగదారులు విద్యుత్ సిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు.

## కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న ప్రభుత్వాలు

*నేలకొండపల్లి, జూన్ 7 ప్రభాతవార్త:*

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తోన్నాయని ఐఎఫ్‌టియు పాలేరు ఏరియా కార్యదర్శి పగిడికత్తుల రామదాసు తీవ్రంగా ధ్వజమెత్తారు. శుక్రవారం నేలకొండపల్లి నందు స్థానిక విలేకరులతో పగిడికత్తుల రామదాసు మాట్లాడుతూ 29 కార్మిక చట్టాలను నాలుగు కోడ్‌లుగా మారుస్తూ కార్పోరేట్ సంస్థలకు అనుకూలమైన కార్మిక వ్యతిరేక చట్టాలను తీసుకొచ్చారని ఆయన ఆరోపించారు. లాభాల్లో నడుస్తున్న ప్రభుత్వ రంగ సంస్థలను బహుళ జాతి కంపెనీలకు కారుచౌకగా అప్పగిస్తోన్నారని ఆయన విమర్శించారు. ఇటువంటి ప్రజా,కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న పాలక ప్రభుత్వాల చర్యలను నిరసిస్తూ ఐఎఫ్‌టియు అనేక పోరాటాలు చేస్తోందని ఆయన చెప్పారు. సంఘంను బలోపేతం చేసేందుకు గాను ఈ నెల 8వ తేదీన పాలేరులో ఐఎఫ్‌టియు అనుబంధ భారత కార్మిక సంఘాల సమైఖ్య రెండవ మహాసభను జరుపనున్నట్లు ఆయన చెప్పారు. ఈ మహాసభ ప్రారంభోపన్యాసకులుగా ఐఎఫ్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రామయ్య పాల్గొంటారని ఆయన చెప్పారు. ఈ మహాసభకు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టియు నాయకులు గోసు పుల్లయ్య, శీలం లెనిన్, ఎడవల్లి ఉపేందర్, బిక్షం, గురవయ్య, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## నీటి సరఫరాపై ఇంటింటి సర్వే

*నడిగూడెం,జూన్07,ప్రభాతవార్త :*

గ్రామీణ ప్రాంతాలలో మిషన్ భగీరథ నీరు ఇంటింటికి సరఫరా జరుగుతుందా ... అనే విషయమై సర్వే చేపట్టారు. పలు కారణాలతో మిషన్ భగీరథ నీరు ఇండ్లకు సక్రమంగా సరఫరా కావడం లేదు. ఈ వేసవిలో ప్రజలు కొంతమేరకు త్రాగునీటి సమస్యను ఎదుర్కొన్నారు. మిషన్ భగీరథ ట్యాంకులు నిండకపోవడం, పైపులైన్‌లు లీక్ అవ్వడం నిర్వహణ లోపం కారణంగా నీరు సక్రమంగా సరఫరా కాలేదు. దీంతో పంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో నీటి సరఫరాపై ఇంటింటి సర్వే కార్యక్రమం నిర్వహిస్తున్నారు. అంగన్‌వాడీ, ఆశాకార్యకర్తలు కూడా ఈ సర్వేలో పాల్గొంటున్నారు. పది రోజుల్లో సర్వే పూర్తి గావించి వివరాలను యాప్‌లో పొందుపరచాలని అధికారులు ఆదేశించారు. ఈ మేరకు జిల్లా పంచాయతీ అధికారులు, సర్వేపై చర్యలు చేపట్టారు. తప్పుడు వివరాలు నమోదు చేయకుండా వాస్తవ వివరాలను తెలపాలని అధికారులు ఆదేశించారు. దీంతో పంచాయతీ కార్యదర్శుల ఆద్వర్యంలో సర్వే కొనసాగుతుంది. ఇంటింటికి వెళ్ళి రోజు నీరు సరఫరా అవుతుందా .. ఎన్ని రోజులకు ఒకసారి వస్తున్నాయి. తదితర అంశాలను సర్వేలో అధికారులు ప్రజలను అడిగి తెలుసుకుంటున్నారు. గ్రామాల్లో మిషన్ భగీరథ నీరు వృధా కాకుండా సక్రమ సరఫరాపై అధికారులు దృష్టి సారించి సర్వే చేపట్టారు.

## క్రికెట్ కిట్ వితరణ

*అనంతగిరి ప్రభాతవార్త:*

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఈనెల 4వ తేదీన వెలువడిన అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ గెలుపొంది, ప్రభుత్వాన్ని నెలకొల్పుతున్న సందర్భంగా మండల పరిధిలోని ఖానాపురం గ్రామంలో క్రికెట్ యూత్ సభ్యులకు అదే గ్రామానికి చెందిన టిడిపి గ్రామ శాఖ అధ్యక్షుడు గింజుపల్లి జగన్ క్రికెట్ కిట్‌ను అందజేశారు. ఈ సందర్భంగా కాబోయే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం యూత్ సభ్యులు గింజుపల్లి జగన్ ప్రత్యేకంగా సన్మానించారు.



# ఉత్కంఠ పోరులో తీన్మార్ మల్లన్న ఎన్నిక లాంఛనమే



దాదాపు 18వేలకు పైగా మెజారిటీ
ఇప్పటికే 48 మంది ఎలిమినేషన్
బిజెపి అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి ఎలిమినేషన్
పటిష్ట భద్రత ఏర్పాట్లు జిల్లా ఎస్పీ చందనాదీప్తి



ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ

నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు నల్లగొండలోని దుప్పల పల్లి గిడ్డంగులు మూడవరోజు కొనసాగుతోంది. మొదటి ప్రాధాన్యతా ఓట్లలో ఫలితం తేలకపోవడంతో రెండో ప్రాధాన్యతా ఓట్లను లెక్కిస్తున్నారు. ఇందులో భాగంగా ఎలిమినేషన్ ప్రక్రియ కొనసాగుతోంది. ఇప్పటిదాకా 48 మంది ఎలిమినేట్ అయ్యారు. కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు టిఆర్ఎస్ అభ్యర్థి ఏనుగ రాకేష్ రెడ్డి మధ్య నువ్వా నేనా అన్నట్టు పోటీ నడిచింది. గత మూడు రోజుల నుండి ఉత్కంఠ భరితపూరులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న విజయకేతనం ఎగురవేయం ఇక లాంఛనమే. తీన్మార్ మల్లన్న విజయానికి అవసరమైన కోట రాకపోవడంతో 49వ ఎనిమినేషన్‌లో భాగంగా టిఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డి ఓట్ల లెక్కింపులో రెండవ ప్రాధాన్యత ఓట్లలో కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న విజయకేతనం 18,500 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. రెండో ప్రాధాన్యత ఓట్ల లెక్కింపులో ఇప్పటివరకూ 48 మంది అభ్యర్థులను ఎలిమినేట్ చేశారు. 48 మంది అభ్యర్థుల్లో కాంగ్రెస్, భారాస అభ్యర్థులకు పోటాపోటీగా ఓట్లు షేర్ అవుతున్నాయి. భాజపా అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి ఎలిమినేషన్ ప్రక్రియ పూర్తయిన తర్వాత కాంగ్రెస్ (తీన్మార్ మల్లన్న)కు 1,23,709, భారాస (రాకేశ్ రెడ్డి)కు 1,04,846 ఓట్లు వచ్చాయి. ప్రస్తుతం తీన్మార్ మల్లన్న 19వేల ఓట్ల ఆధిక్యంలో కొనసాగుతున్నారు. భాజపా, స్వతంత్ర అభ్యర్థి అశోక్ ఎలిమినేషన్ తర్వాత కూడా మల్లన్న ఆధిక్యంలో ఉండటంతో గెలుపు ఖాయమనే అంచనాలు ఊపందుకున్నాయి. రాత్రి 9గంటల కల్లా తుదిఫలితం వెలువడే అవకాశం ఉందని భావిస్తున్నారు.

**ఎలిమినేట్ రౌండ్38 గెలుపు కోటా:** 1,55,095ఓట్లు నిర్ణయించారు. 37 మంది ఎలిమినేషన్ పూర్తిచేసి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న 597(1,23,419). బిఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డి 428(104676). బిజెపి అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి :258(43571). స్వతంత్ర అభ్యర్థి అశోక్ కుమార్ :165(29862). ఓట్లు సాధించారు.

### ఉత్కంఠ రేపుతున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఫలితం.....

రెండో ప్రాధాన్యత ఓట్ల లెక్కింపులో 33 మంది అభ్యర్థులు ఎలిమినేషన్. 33 మంది అభ్యర్థుల రెండో ప్రాధాన్యత ఓట్లలో కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులకు పోటాపోటీగా షేర్ అవుతున్న ఓట్లు 33 మంది అభ్యర్థుల ఎలిమినేషన్ తర్వాత అభ్యర్థుల తుది ఓట్లు. తీన్మార్ మల్లన్న (కాంగ్రెస్) 123210, రాకేష్ రెడ్డి (బీఆర్ఎస్) 104514, ప్రేమేందర్ రెడ్డి (బిజెపి) 43486అశోక్ గౌడ్ (స్వతంత్ర) 29776బీజేపీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి లిమినేషన్ తర్వాతే ఫలితంపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది. మ్యాజిక్ ఫిగర్ కు కావలసింది 1,55,095 ఓట్లు. ఇవ్వాళ తుది ఫలితం సాయంత్రం తర్వాతే ఇక బీజేపీకి 118, స్వతంత్ర అభ్యర్థి అశోక్‌కు 76 ఓట్లు ఇక బీజేపీకి 118, స్వతంత్ర అభ్యర్థి అశోక్‌కు 76 ఓట్లు పోలయ్యాయి. మొత్తంగా కాంగ్రెస్ అభ్యర్థి ఆధిక్యంలో కొనసాగుతున్నారు. ఎమ్మెల్సీ ఎన్నిక గెలుపు కోటా ఓట్లను 1,55,095గా నిర్ణయించారు. దీంతో మల్లన్న గెలవాలంటే 32,282 రెండో ప్రాధాన్యతా ఓట్లు కావాల్సి ఉండగా, రాకేశ్ రెడ్డి గెలుపునకు 50,847 ఓట్లు రావాల్సి ఉంది. ఈసారి 25,824 ఓట్లను చెల్లనవిగా అధికారులు గుర్తించారు. స్వతంత్ర అభ్యర్థి అశోక్ కుమార్‌గౌడ్ ఎలిమినేషన్ మొదలైంది.

### పటిష్ట భద్రత ఏర్పాట్లు జిల్లా ఎస్పీ చందనాదీప్తి ...

ఉమ్మడి నల్లగొండ, ఖమ్మం, వరంగల్ యం.ఎల్.సి పట్టభద్రుల ఉప ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ పూర్తి అయ్యేంత వరకు ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పటిష్ట భద్రతా కొనసాగుతోందని జిల్లా ఎస్పి చందనా దీప్తి వెల్లడించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ విజయోత్సవ ర్యాలీలకు అనుమతి తప్పనిసరని, ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించి చట్ట విరుద్ధమైన చర్యలకు పాల్పడితే ఆర్.పి ఆక్ట్ ప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎలక్షన్ గైడ్ లైన్స్ ప్రకారం కేసు అయిన వారు భవిష్యత్ లో పోలింగ్ ఏజెంట్లుగా అనర్హులన్నారు. ప్రతి ఒక్కరూ ఎలక్షన్ నిబంధనలకు కట్టుబడి కౌంటింగ్ ప్రక్రియ సజావుగా జరిగేందుకు సహకరించాలన్నారు.









నల్లగొండ వార్త

## విదేశాలకు వెళ్లేందుకు డబ్బులు లేక విద్యార్థి ఆత్మహత్య

నలగొండ అర్బన్ ప్రభాతవార్త



విదేశాలకు వెళ్లి చదువు కునేందుకు ఆర్థిక స్తోమత లేక ఓ విద్యార్థి తీవ్ర మనస్థాపంతో రైలు కింద పడి ప్రాణాలు తీసు కున్నాడు. ఈ హృదయ విషాదకర ఘటన నల్గొండ జిల్లాలో చోటుచేసుకుంది. రైల్వే పోలీసులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. నల్గగొండ జిల్లా కేంద్రానికి సమీపంలో ఉన్న చందనపల్లి గ్రామానికి చెందిన కొడదల శంకర్-జయమ్మ దంపతులకు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు శివమణి(20) సంతానం. అయితే ఆటో నడుపుతూ కుటుంబాన్ని పోషిస్తున్న శంకర్ పెద్ద కూతురు పెళ్లి చేశాడు. రెండో కూతురు ఝాన్సీ డిగ్రీ చదువుతూ సింగర్ గా రాణిస్తుంది. కుమారుడు శివమణి చిన్నప్పటి నుంచి చదువులో బాగా రాణించేవాడు. హైదరాబాద్ లో అగ్రి కల్చర్ బీఎస్సీలో శివమణి సీటు సంపాదించాడు. విదేశాలకు వెళ్లే ఛాన్స్ వచ్చింది. అందుకోసం సుమారు రూ. 10 లక్షల వరకు అవసరమైంది. అమెరికా వెళ్తే మనందరి జీవితాలు బాగుపడతాయని, అప్పులు అన్ని తీరుతాయని అమ్మానాన్నను ఒప్పించాడు. దాంతో వాళ్లు అందినకాడల్లా అప్పు కోసం ప్రయత్నించారు. డబ్బు కట్టాల్సిన సమయం దగ్గర పడుతుండటం ఒకవైపు, తల్లిదండ్రులు తన కోసం వేరొకరి దగ్గర చేయి చాపాల్సి రావడం మరోవైపు శివమణిని తీవ్రంగా కుంగదీశాయి. తనకు విదేశాలకు వెళ్లే అదృష్టం లేదనుకుని కుంగిపోయాడు. తీవ్ర మనస్థాపానికి గురైన శివమణి శుక్రవారం మధ్యాహ్నం రైలు పట్టాలపైకి వెళ్లి అక్కకు వీడియో కాల్ చేశాడు. నన్ను క్షమించండి. మిస్ యూ ఆల్ అంటూ గూడ్స్ రైలు కిందపడి ప్రాణాలు తీసుకున్నాడు. కొడుకే ప్రాణంగా బతికిన ఆ తల్లిదండ్రులకు తీరని వేదన మిగిల్చాడు. ఏది ఏమైనా పేదరికం కారణంగా బాగా చదివే విద్యార్థి ప్రాణాలు తీసుకోవడం ఇప్పుడు స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది. శివమణి మృతితో గ్రామంలో విషాద చాయలు అలముకున్నాయి. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మోడల్ స్కూల్ ఆరవ తరగతి ప్రవేశ పరీక్ష ఫలితాల విడుదల

**చిగురుమామిడి, ప్రభాతవార్త** చిగురుమామిడి మండలంలోని ముల్కనూర్‌లో గల మోడల్ స్కూల్లో 2024-25 విద్యా సంవత్సరానికి గాను 6వ తరగతిలో ప్రవేశాల కొరకై నిర్వహించిన ప్రవేశ పరీక్ష ఫలితాలు శుక్రవారం రోజున విడుదల అయినట్లు ప్రిన్సిపాల్ కొడిమ్యాల శ్రీనివాస్ తెలిపారు. సెలక్షన్ కాబడిన విద్యార్థులు అడ్మిషన్ నిమిత్తం స్టడీ సర్టిఫికేట్, ట్రాన్స్‌ఫర్ సర్టిఫికేట్ (టీసీ), ఆధార్‌కార్డు, కుల, ఆదాయ సర్టిఫికేట్, మోడల్ స్కూల్ అప్లికేషన్ ఫారంతో బాటు పరీక్ష రాసిన సమయంలో జారీ చేయబడిన హాల్‌టికేట్ అందజేసి ఈ నెల 10వ తేదీ నుండి అడ్మిషన్స్ పొందవచ్చని ప్రిన్సిపాల్ తెలిపారు.

## హోటళ్లపై ఫుడ్ సెఫ్టీ అధికారుల ఆకస్మిక తనిఖీలు

### నల్లగొండలో పలు హోటళ్లు, రెస్టారెంట్లలో తనిఖీలు

### ముమ్మర తనికీలు చేపట్టిన ఫుడ్ సేఫ్టీ అధికారి స్వాతి

ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ

నల్లగొండ జిల్లాకేంద్రంలో పలు హోటళ్లు, రెస్టారెంట్లపై జిల్లా ఇన్‌చార్జ్ ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ పి.స్వాతి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తనిఖీలో భాగంగా అపరిశుభ్రంగా ఉన్న వంట గదులను పరిశీలించి వారికి నోటీసులు అందజేశారు. స్టోర్ రూమ్‌లో రూ.5వేల విలువగల ఎక్స్పైడ్ ప్రొడక్ట్స్‌ను తొలగించారు. అలాగే రంగులు కలిపిన ఆహార పదార్థాలను సాస్ బాటిల్లను పెరుగు, అల్లము లాంటి పదార్థాలను అనుమానించి అనుమానిత ఆహార నమూనాలను సేకరించి పరీక్షల నిమిత్తం హైదరాబాదులో గల ల్యాబ్ కి పంపించారు. రిపోర్ట్స్ కల్తీ అని తేలితే వారిపై కఠిన చర్యలు ఉంటాయని ఫుడ్ ఇన్స్పెక్టర్ స్వాతి తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా హోటలలో అపరిశుభ్రత కలిగిన మరియు కల్తీ ఆహారం విక్రయించి ప్రజల ఆరోగ్యాలతో చెలగాటం ఆడే వారిపై కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. ఇకపై తరచుగా ఆకస్మిక దాడులు కొనసాగుతాయని విక్రయదారులు ముఖ్యంగా హోటల్స్ నడిపేవారు ప్రజలకు నాణ్యమైన కల్తీ లేని ఆహారాన్ని అందించాలని, లేనిచో వారిపై చట్టరీత్యా చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఫుడ్ సేఫ్టీ సిబ్బంది పాల్గొన్నారు.





# రైతుభరోసా హామి తక్షణమే అమలు చేయాలి

### ...ఉజ్జిని రత్నాకర్‌రావు

చండూరు రూరల్,7జూన్,ప్రభాతవార్త:

ఎన్నికల ముందు ఇచ్చిన రైతుభరోసా హామీని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని సిపిఐ సీనియర్ నాయకులు ఉజ్జిని రత్నాకర్‌రావు డిమాండ్ చేశారు. శుక్రవారం చండూరు మండల పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ వ్యవసాయ సీజన్ ప్రారంభం అయినప్పటికీ రైతు భరోసా సాయంపై ప్రభుత్వం ప్రకటనలకే పరిమితం అయ్యిందని అన్నారు. 2లక్షల రుణమాఫి ఆగష్టు15వ తారీఖు లోగా మాఫీ చేస్తానని చెబుతూ వస్తుందని, రైతులు వ్యవసాయ పెట్టుబడి కోసం ప్రైవేట్ వ్యాపారుల, బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారన్నారు. పాత అప్పులు చెల్లిస్తేనే ఇస్తామని ,గత 5 సంవత్సరాలుగా అప్పులు చెల్లించడం లేదని రైతులపై ఒత్తిడి తెస్తూ కోర్టు నోటీసులు పంపుతున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. మార్కెట్‌లో పత్తి విత్తనాలతోపాటు వరి తదితర విత్తనాలు వ్యాపారస్తులు ఎక్కువ రేట్లకు అమ్మడమే కాకుండా నకిలి విత్తనాలు



అమ్ముతున్నారన్నారని అన్నారు. తక్షనమే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రైతులను ఆదుకోవడానికి విత్తనాలు ఎరువుల మందులతోపాటు రైతుభరోసా కింద ఇస్తానన్న రూ. 2లక్షలు తక్షణమే మాఫి చేసి తిరిగి పెట్టుబడి సహాయాన్ని ఇప్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు నలపరాజు రామలింగయ్య, మండల కార్యదర్శి నలపరాజు సతీష్ కుమార్, కార్యవర్గ సభ్యులు జెల్ల శ్రీను, చెడుబుద్ది ఉషయ్య, అందిర్క పరమేశ, నెల్లికంటి శంకర్, తదితరులు పాల్గొన్నారు.




## ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన

### ..కౌన్సిలర్ కోడి వెంకన్న

చండూరు రూరల్,7జూన్,ప్రభాతవార్త:



చండూరుకు చెందిన డిసిసిబి డైరెక్టర్ కోడి సుష్మ భర్త, కౌన్సిలర్, జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యుడు కోడి వెంకన్న శుక్రవారం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని తన సోదరుడైన మాజి సర్పంచ్ కోడి గిరిబాబుతో కలిసి హైద్రాబాద్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. కౌన్సిలర్ కోడి వెంకన్న స్థానికంగా బిఆర్ఎస్ ముఖ్య నాయకుడిగా, మాజి ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ముఖ్య అనుచరుడిగా ఉన్నారు. ఆయన ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డిని కలవడంతో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు స్థానికంగా జోరుగా ప్రచారం జరుగుతోంది. దీనిపై కోడి వెంకన్నను వివరణ కోరగా నల్లగొండ డిసిసిబి చైర్మన్ అవిశ్వాస విషయమై ఎమ్మెల్యేను కలిసినట్లు, రాజకీయ ప్రస్తావన ఏమీ రాలేదంటూ చెప్పుకొచ్చారు.

## ఘనంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం

మునుగోడు,7జూన్,ప్రభాతవార్త:



మండలంలోని జమస్తాన్ గ్రామంలోని శ్రీశ్రీశ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్చరణల మద్య కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగవైభవంగా నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజి సర్పంచ్ పంతంగి పద్మ స్వామిగౌడ్, మునుగోడు మాజి కోఆప్షన్ సభ్యులు పాలకూరి నరసింహగౌడ్, గ్రామస్తులు జాజుల స్వామిగౌడ్, ముంత యాదగిరి, ముంత అంజయ్య, జాజుల శంకర్, పగిళ్ల సైదులు, ముంత మారేష్, ముంత శ్రీనివాసులు, హేమంత్, పతంగి వెంకన్న, ప్రసాద్, రవి, పాల్గొన్నారు.

## పోతరాజు చెరువును పునరుద్దరించాలి

చిట్యాల, జూన్ 7, ప్రభాతవార్త:



చిట్యాల మున్సిపాలిటీలోని జాతీయ రహదారిపై గల పోతరాజు ఏర్పాటుచేసిన చెత్త డంపింగ్ యార్డు తొలగించి, చెరువును పునరుద్ద రించాలని సిపిఐ మండల కార్యదర్శి ఎండి అక్బర్ డిమాండ్ చేశారు. చెరువులో చెత్త వేయడం ద్వారా ఆయా ప్రాంతాల వాసులకు, రహదారి వెంట వెళ్తున్న వాహనదారులకు దుర్వాసనతో వివిధ రోగాలకు కారణమవుతుందని ఆయన అన్నారు. గతంలో ఈ సమస్య చేసిన అధికారులు పట్టించుకోలేదని తెలిపారు. చెరువులో గల అక్రమ కట్టడాలను తొలగించాలని డిమాండ్ చేశారు. చెరువును పరిశీలించిన వారిలో పార్టీ పట్టణ కార్యదర్శి ఎస్‌కె షరీఫ్, నాయకులు దేశగాని బాలరాజు, గుండాల సత్తయ్య, నామనంది అంజయ్య తదితరులు ఉన్నారు.

## ఆర్థిక సహాయం అందజేసిన ..మాజి సర్పంచ్ పారిజాత జనార్ధన్

చండూరు రూరల్,7జూన్,ప్రభాతవార్త:



కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకుడు ఎర్రజల్ల రాములు ఆకస్మిక మరణానికి చింతిస్తూ వారి కుటంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ శుక్రవారం చండూరు మాజి సర్పంచ్ కలిమికొండ పారిజాత జనార్ధన్ పదివేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని రాములు కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పున్న ధర్మేంద్ర, కేసాని కరుణాకర్‌రెడ్డి, పన్నాల లింగయ్య, కారింగు రామ్మూర్తి, గజ్జల చిన్నపురెడ్డి, హైమద్, కారింగు మల్లిఖార్జున్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి;

### జడ్పీ సీఈఓ శోభారాణి

రామన్నపేట, జూన్7 ప్రభాతవార్త



బడిఈడు పిల్లలందరూ ప్రభుత్వ పాఠశాలలో చేరి ఆ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలని యాదాద్రి–భువనగిరి జిల్లా పరిషత్తు సీ. ఈ. ఓ శోభారాణి సూచించారు. మండలంలోని దుబ్బాక ప్రాథమిక పాఠశాలలో జరుగుతున్న డ్రింకింగ్ వాటర్ డిస్ ఫంక్షనల్, టాయిలెట్స్, పాఠశాలలో నెలకొన్న మేజర్ అండ్ మైనర్ పనులను వారు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్బంగా శోభారాణి మాట్లాడారు. భావితరాలకు ఉపయోగకరంగా ఉండేవిధంగా ప్రతీ ఒక్కరూ మొక్కలను నాటాలని తెలిపారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో ఎం. పి. డి. వో యాకూబ్ నాయక్, ఏ. పి. వో వెంకన్న, మండల నోడల్ అధికారి గవ్వా జ్యోతి, ఏ. ఈ. వై వెంకటేశ్వర్లు, పాఠశాల ప్రధానోపాద్యాయులు ఉయ్యాల భిక్షం, ఏ. ఏ. పి. సి చైర్మన్ తుమ్మల పల్లవి, పంచాయితీ కార్యదర్శి ఎం. పవన్‌కుమార్ తదితరలు పాల్గొన్నారు.

## భయ్యు భవాని ప్రసాద్‌కు సన్మానం

### ఆల్ ఇండియా నీట్‌లో 552 మార్కులు

డిండి, జూన్ 7,ప్రభాతవార్త



తవక్లాపూర్ గ్రామానికి చెందిన భయ్యా వెంకటయ్య రమాదేవీల కుమారుడు భయ్యా భవాని ప్రసాద్ ఉత్తీర్ణత సాధించాడు. వారికి భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా కౌన్సిల్ సభ్యులు తూం బుచ్చిరెడ్డి, మండల కార్యవర్గ సభ్యులు గోరటి వెంకటయ్య చేతుల మీదుగా భయ్యా భవాని ప్రసాద్‌కు శాలువా కప్పి పూలమాల వేసి సన్మానం చేయడం జరిగింది. బాగా చదువు కొని మీ తల్లిదండ్రులకు తవక్లాపూర్ గ్రామానికి గుండ్లపల్లి మండలానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని అభినందిచారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి నల్లగొండ జిల్లా సహాయ కార్యదర్శి నూనె వెంకటేశ్వర్లు, నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులు ఎనమల్ల నవీన్, సిపిఐ తవక్లాపూర్ గ్రామశాఖ కార్యదర్శి వంకేశ్వరం చక్రి, సహాయ కార్యదర్శి బయ్యు శ్రీను, గోరటి అల్లయ్య, నూనె వెంకటేష్, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రశాంత్‌రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన జివిఆర్

**మానకొండూర్, ప్రభాతవార్త :** మండల పరిధిలోని పచ్చునూర్ గ్రామానికి చెందిన గోపు ప్రశాంత్‌రెడ్డి అనే యువకుడు ఇటీవల హత్యకు గురైన విషయం తెలిసిందే. శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జివి. రామకృష్ణారావు ప్రశాంత్‌రెడ్డి కుటుంబాన్ని పరామర్శించి చిత్రపఠానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ శేఖర్‌గౌడ్, బిఆర్ఎస్ నాయకులు ప్రవీణ్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# రీచార్జ్ చేసుడే... కానీ రింగుల సప్పుడు లేదు..!

**- సిగ్నల్ రాదు... హలో లేదు..!!**

**- టవర్ వేశారు..**

**సిగ్నల్స్ మరిచారు**

**- నాలుగు గ్రామాల్లో**

**సెల్‌ఫోన్‌వాడుకసేవలు లేవు**

**- ఎమ్మెల్యే చొరవచూపాలని**

**గ్రామస్తుల వేడుకోలు**



రఘునాథపల్లి, జూన్ 7 ప్రభాతవార్త :

ఆ గ్రామాలకు లేక లేక టవరేశారు... కానీ వేసినవారు సిగ్నల్స్ మరిచారేమో.. ప్రజలు రీచార్జ్ చేస్తున్నా మా సెల్‌పోన్లల్లో రింగుల సప్పుడు మాత్రం లేకపోయిందని ప్రజలు వాపోతున్నారు. సెల్‌ఫోన్ వాడుకల్లో లేక ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నామని ఎమ్మెల్యే చొరవ చూపించాలని గ్రామస్తులు వేడుకుంటున్న సంఘటన రఘునాథపల్లి మండలంలో నెలకొంది.... సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.... రఘునాథపల్లి మండలంలోని మండలగూడెం, కుసుంబాయి తండా, జాఫర్‌గూడెం, కుర్చపల్లి, రామన్నగూడెం గ్రామాలలో గతంలో నుంచి మండలానికి మారుమూల గ్రామాలుగా పిలువబడే ఈ నాలుగు గ్రామాలలో సెల్‌ఫోన్లు మొదలైనప్పటి నుంచి సిగ్నల్స్ సరిగా రాకపోవడంతో సెల్‌వాడకాలు అందుబాటులో లేకపోవడంతో ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటు ఎన్నో ఏండ్ల నుంచి ఆ గ్రామాల పరిస్థితి అట్లనే ఉంది. నాలుగు గ్రామాలకు ఎలాంటి నెట్వర్క్ సిగ్నల్స్ రావడం లేదని, సెల్‌ఫోన్లు వాడకదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, తాబేలు నడక నడిచినట్లు నెమ్మది నెమ్మదిగా సంవత్సరాల తరబడి నిర్మించినప్పటికీ సిగ్నల్స్ పాయింట్ ఏర్పాటు చేయక వినియోగంలోకి రాలేదు. ఎన్నిసార్లు నెట్వర్క్ యమాజమాన్యానికి విన్నివించుకున్నా పట్టించుకున్న పాపాన పోలేదని ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తంచేశారు. సెల్‌ఫోన్లో రీచార్జ్ చేసుకోవడమే గానీ రింగిల సప్పుడు మాత్రం లేవని ఒకవేళ రింగ్ అయినప్పటికీ నెట్వర్క్ రాకపోవడంతో దాబాలపైకి ఎక్కడం లేకపోతే ఊరికి కిలోమీటరు దూరంపోయి ఎత్తయిన ప్రదేశాలలో నిలబడడం అప్పటికీ సిగ్నల్స్ రాక హలో హలో అంటూ నెత్తిగోక్కోవడం.. జుట్టు పీక్కోవడం తప్ప చేసేదేమీ లేదని వాపోతు న్నారు. అక్కడి ప్రజలు విద్యార్థులు సమాచారాలు అందక విద్యా పరంగా గానీ, వైద్యపరంగా గానీ ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు. ఇలాంటి దౌర్భాగ్యంతో కొంతమంది విద్యార్థులు స్వగ్రామాలకు వెళ్లాలంటేనే మక్కువ చూపడం లేదని, అక్కడ ఉండే తల్లిదండ్రులకు పిల్లల బాగోగులు తెలియడంలేదని, ఇటువైపు ఎవరైనా బంధువులు రావాలంటే కూడా ఇంత ఆధునిక యుగంలో కూడా ప్రపంచంలోకూడా మీకు ఇంత అజ్ఞాతంలో ఉంటున్నారని ప్రశ్నిస్తున్నారని, మా బాధ ఎవరూ పట్టించుకుంటారని, ఇప్పటికైనా స్పందించి మా నాలుగు గ్రామాలకు నిర్మించబడిన నెట్వర్క్ టవర్‌కు సిగ్నల్స్ ఏర్పాటు చేయించి ఈ గ్రామాల ప్రజల హలో హలో సమస్యను పరిష్కరించాలని స్థానిక ప్రజాప్రతినిధులను ప్రజలు వేడుకుంటున్నారు. ఈవిషయమై ఎన్నో ఏళ్లనుంచి ఎందరో రాజకీయ పెద్దలను కలిసినప్పటికీ ప్రైవేటు సెల్‌ఫోన్ సిగ్నల్ టవర్ నిర్మించి సిగ్నల్స్ పెట్టక గాలికి వదిలేసారని, ఈ సెల్‌ఫోన్ టవర్ సమస్యతో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, ఇప్పటికైనా రఘునాథపల్లి ప్రైవేటు టెలిఫోన్ ఆపరేటర్ యాజమాననయంతో మాట్లాడి మా హలో హలో సమస్య నుంచి విముక్తి పొందే విధంగా మార్గం చూపి నెట్వర్క్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని వారు సంబంధిత అధికారులను కోరుతున్నారు.

## ఎంపీ చామలకు శుభాకాంక్షలు తెలిపిన వేమళ్ల సత్యనారాయణరెడ్డి

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



పార్లమెంట్ ఎన్నికల్లో రెండులక్షలకు పైగా మెజార్టీతో గెలుపొందిన భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్‌రెడ్డికి శుభా కాంక్షలు తెలియచేసినట్లు జనగామ మాజీ మున్సిపల్ చైర్మన్ వేమళ్ల సత్య నారాయణరెడ్డి తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్‌లోని మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి నివాసంలో ఎంపీ చామలకిరణ్‌కుమార్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియచేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో జనగామ జిల్లా కాంగ్రెస్‌పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో వేగంగా పుంజుకుంటున్న బిజెపి

చెన్నారావుపేట, జూన్ 7, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్రంలో బిజెపి రోజు రోజుకు చాప కింద నీరులాగా శరవేగంగా పుంజుకుంటుందని ఆ పార్టీ మండల కన్వీనర్ దామెరుప్పుల శేఖర్ అన్నారు. ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో ప్రధాని నరేంద్రమోడి నాయకత్వంలో ఎన్డీఏ కూటమి మరోసారి ఘన విజయం సాధించడంతో శేఖర్ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలో పార్టీ శ్రేణులు స్వీట్లు పంచి పెట్టారు. అనంతరం జరిగిన పాత్రికేయుల సమావేశంలో శేఖర్ మాట్లాడుతూ ప్రతిపక్ష పార్టీలు ఎన్ని కుట్రలు చేసినా దేశ ప్రజలు మరోసారి మోదికి పట్టం కట్టారని అన్నారు. అలాగే మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేసిన సీతారాంనాయక్‌కి నర్సంపేట నియోజకవర్గం నుండి ప్రజలు ఆదరించారని, గతంలో ఎన్నడు లేని విధంగా చెన్నారావుపేట మండలం నుండి బిజెపికి 2759 ఓట్లు వేశారని అన్నారు. మండల, జిల్లా నియోజకవర్గ పార్టీ నాయకుల ఆదేశాలతో రాభోయే రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి గట్టి పోటీ ఇస్తామని అన్నారు. మూడోసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టబోతున్న నరేంద్రమోదికి మండల పార్టీ పక్షాన శుభాకాంక్షలు తెలుపుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో బూత్ కన్వీనర్లు కొండి లక్ష్మినర్సయ్య, నామోజు బ్రహ్మాచారి, వీరమల్ల మహేందర్, కందాల చంద్రమౌళి, మరాఠీ ఉప్పలయ్య, వనపర్తి కొమురయ్య, కందికొండ అఖిల్, మురహరి నవీన్, పోతరాజు రవితేజ తదితరులు పాల్గొన్నారు.

## ఛలో హైదరాబాద్ ధర్నాను విజయవంతం చేయాలి

నర్సంపేట, జూన్ 7, ప్రభాతవార్త




హైదరాబాద్‌లో జూన్ 10 సోమవారం రోజున నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలని తెలంగాణ స్టేట్ సివిల్ సప్లై హమాలీ యూనియన్ డివిజన్ అధ్యక్షులు కొత్తగట్టు నర్సింగం అన్నారు. శుక్రవారం ఉదయం సివిల్ సప్లైస్ హమాలీ గోదాం ప్రాంగణంలో నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు గుంపెల్లి మునీశ్వర్ మాట్లాడుతూ కార్మికులంతా ఏకమై హక్కుల సాధన కోసం తలపెట్టిన ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. రాయరాకుల సతీష్, కే.మల్లయ్య, ఎం.మహేందర్, ఎం.రవి, ఐలయ్య, జీ. కుమారస్వామి, టీ.రామన్న, కిషన్ పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

చెన్నారావుపేట, జూన్ 7, ప్రభాతవార్త



మండల కేంద్రానికి చెందిన పల్లకొండ ఐలయ్య ఇటీవల వడ దెబ్బతో మృతిచెందగా బాధిత కుటుంబానికి ఆదర్శ కాలనీ వారు శుక్రవారం ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా కుటుంబాన్ని పరామర్శించి క్వింటాన్ బియ్యంతో పాటు ఇతర సామాగ్రి సుమారు రూ.10వేల విలువ చేసే వస్తు సామాగ్రిని అందించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు ఇళ్ల సూరయ్య, గొడిశాల సురేందర్‌గౌడ్, కాలే రాములు, కోరె రవి, ముదురు రమేష్, కంది నారాయణరెడ్డి, ఎర్ర రవీందర్, పులి రమేష్, కుసుమ సారంగం, ఇళ్ల ప్రసాద్, ఆరె శివయ్య, ముత్యం రాజు, నరిగె రవి,నరిగే శివరాజు తదితరులు పాల్గొన్నారు.

# మూతపడిన ప్రభుత్వ పాఠశాలలను తెరిపించాలి

**-ప్రాథమిక పాఠశాలల్లో ప్రతీ**

**తరగతికి ఒక టీచర్‌ను**

**కేటాయించాలి**

**- పలు డిమాండ్‌లతో అదనపు**

**కలెక్టర్‌కు టీపీటీఎఫ్ వినతి**



ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

తెలంగాణ ప్రోగ్రెసీవ్ టీచర్స్ ఫెడరేషన్ (టీపీటీఎఫ్) జనగామ జిల్లా ఆధ్వర్యంలో శుక్రవారం జనగామ జిల్లాలో మూతపడిన ప్రభుత్వ పాఠశాలలను తెరిపించాలని జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్‌కు వినతిపత్రం అందచేశారు. ఈసందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.శ్రీనివాస్ మాట్లాడుతూ వివిధ కారణాలతో జిల్లాలో 58పాఠశాలలు మూసివేశారని, విద్యాహక్కు చట్టం-2009ప్రకారం 6నుంచి 14సంవత్సరాల బాలబాలికలకు పాఠశాల అందుబాటులో ఉండాలని అందుకోసం మూతబడిన అన్ని పాఠశాలలను తెరిపించాలని డిమాండ్‌చేశారు. విద్యార్థులందరికి నాణ్యమైన, సమానమైన విద్యను అందించడం కోసం ప్రాథహిక పాఠశాలలో తరగతికి ఒక ఉపాధ్యాయుడిని కేటాయించకపోవడం, ప్రతీ తరగతికి ఒక గదిలేకపోవడం, ఒకరిద్దరు టీచర్లే ఐదు తరగతులను బోధించే దుస్థితి ఉండడం, కనీస సౌకర్యాలు కల్పించకపోవడం, ఉద్యోగ విరమణ వల్ల ఖాళీ అయిన స్థానాలను వెంటనే భర్తీచేయకపోవడం, ఉపాధ్యాయులకు బోధనేతర కార్యక్రమాలు అప్పగించడం తదితర ప్రభుత్వ అస్తవ్యస్థ విధానాల ఫలితంగానే సమాజం ప్రభుత్వ బడులకు దూరంగా ఉంటుందని తెలిపారు. గత ప్రభుత్వ విద్యావిధానాల లోపభూయిష్ట ఫలితంగానే బడి ఈడు పిల్లలు గ్రామంలో ఉన్నప్పటికీ పాఠశాలలు మూసివేతకు గురయ్యాయని వాపోయారు. ముఖ్యమంత్రి మూసివేయబడిన పాఠశాలలను తిరిగి తెరిపిస్తామని ప్రకటించడాన్ని ఆహ్వానిస్తున్నా మన్నారు. దానికి తగిన సమాజ ఆమోద కార్యాచరణ రూపొందించాలని విద్యా విధానాల్లో మార్పు తీసుకరావడానికి తల్లిదండ్రులకు ప్రభుత్వం హామీ పడాలని కోరారు. జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.లక్ష్మయ్య, ఎన్ఎన్.రాజు మాట్లాడుతూ ఉపాధ్యాయుల బదిలీలు, పధోన్నతుల ప్రక్రియ తక్షణమే ప్రారంభించాలని, ప్రతీ పాఠశాలకు ఒక సర్వీస్ పర్సన్‌ను నియమించి పాఠశాలలకు కనీస సౌకర్యాలు కల్పించాలన్నారు. ఇన్‌చార్జిలతో నిర్వహించబ డుతున్న ఎంఈవో, డీఈవో తదితర ముఖ్యమైన పర్యవేక్షణ పోస్టులో రెగ్యులర్ పద్ధతిలో పర్యవేక్షణ అధికారులను వెంటనే నియమిం చాలని, అలాగే ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు బి.లక్ష్మయ్య, ఎన్ఎన్. రాజుతో జిల్లానాయకులు వై.వజ్రయ్య, యు.శ్రీహరి, కె.మధుసూదన్ పాల్గొన్నారు.

# బడీడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలి




**మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు..**

**చౌటుప్పల్, జూన్ 7 ప్రభాతవార్త**

బడీడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి నాణ్యమైన విద్యను అభ్యసించాలని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం తంగడపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన పాల్గొని బడిబాటను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని నైపుణ్యతలను కలిగి, విశాలమైన స్థలంలో ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని వసతులతో నాణ్యమైన విద్యాబోధన చేపట్టడం జరుగుతుందని, ప్రతి ఒక్కరు ప్రభుత్వ విద్యా వ్యవస్థను సద్వినియోగం చేసుకోవాలన్నారు. పాఠశాల జీహెచ్‌ఎం డి.భార్గవి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలంగౌడ్, ఉపాధ్యాయులు ఎల్.నర్సింగ్‌రావు, బి.శ్రీరాములు, మోటె సత్తయ్య, సిహెచ్. వెంకటయ్య, ఎ.రాజేంద్ర ప్రసాద్, కె.రవి, డి.వి.రావు, కె.నర్సింహా, పి.రమాదేవి, పి.మంగమ్మ, కె.శ్వేత, కిరణ్, యాదయ్య, శ్రీనివాస్, పి.నవీన్, పి.మోహన్‌రెడ్డి, శ్రీరాములు, అనిత, అంగన్‌వాడి టీచర్లు వసంత, లావణ్య, ఆశా వర్కర్లు, సమభావన సంఘాల ప్రతినిధులు, విద్యార్థినీ, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్ధానాలను నిలబెట్టుకోవాలి

**రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అశోక్**



**మిర్యాలగూడ, జూన్ 7 ప్రభాతవార**

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం బిసి కుల గణన చేపట్టి బిసిలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42శాతం రిజర్వేషన్ కల్పించాలని బిసి యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ అన్నారు. స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో అయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అత్యధికంగా ఉన్న బిసిలను ప్రతి రాజకీయ పార్టీలు ఎన్నికల్లో వాడుకుంటున్నాయన్నారు. ముఖ్యమంత్రి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలని నిలబెట్టుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బిసిల రిజర్వేషన్లు పెంచిన తర్వాత స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో చిలకల మురళీయాదవ్, నర్సింహ, నరేష్,గంగాధర్, రవి, వినోద్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# శంకుస్థాపనకే పరిమితం అయిన రోడ్డు నిర్మాణం

**నడిగూడెం,జూన్07,ప్రభాతవార్త :**

మండల కేంద్రమైన నడిగూడెం ప్రధాన రహదారి నుంచి కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం వరకు సీసీ రోడ్డు నిర్మాణ పనులు శంకుస్థాపనకే పరిమితం అయ్యాయి. రోడ్డు అధ్వానంగా ఉండడంతో పాదాచారులు సైతం నడిచి వెళ్లలేని పరిస్థితి నెలకొంది. లోక్‌సభ ఎన్నికల నోటిఫికేషన్ జారీకు ముందు రోడ్డు శంకుస్థాపన పనులు ప్రారంభించారు. ఆ తరువాత నిర్మాణ పనులు చేపట్టలేదు. దీంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వర్షాలు కురిస్తే గుంతల్లో నీరు నిలబడి నడిచి వెళ్ళలేని పరిస్థితినెలకొంది. ఈ నెల 12న వేసవి సెలవుల అనంతరం పాఠశాలలను పునఃప్రారంభించనున్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, కేజీబీవీపాఠశాలకు సదరు రోడ్డు ద్వారా వెళ్ళాల్సి ఉంటుంది. ఈ లోపు సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టి పూర్తి గావించాలని పలువురు కోరుతున్నారు. సదరు రహదారి గుండా ఎంఈవో, తహసిల్దార్, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం వెలుగు కార్యాలయాలకు ప్రజలు వెళ్ళి వస్తుంటారు. రోడ్డు అధ్వానంగా ఉండడంతో ఇబ్బందులు పడుతున్నందున వెంటనే సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని కోరుతున్నారు.



# రక్షణ లేని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్... పొంచి ఉన్న ప్రమాదం



**తుంగతుర్తి, జూన్ 7 ప్రభాతవార్త:**

రక్షణ కవచం లేని ట్రాన్స్‌ఫార్మర్‌తో ప్రమాదం పొంచి ఉంది. తుంగతుర్తి మండలంలోని వెంపటి గ్రామంలో పెద్దచెరువు కట్టకింద రావుల పెల్లికి వెళ్లే రహదారిలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ రోడ్డుకు ఆనుకుని తక్కువ ఎత్తులో ఉండటంతో పశువులకు, వాహనదారులకు ప్రమాదం పొంచి ఉందని గ్రామస్తులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. తుంగతుర్తి నుండి గొట్టిపర్తి రావులపెల్లి తదితర గ్రామాలకు వెళ్లేందుకు ప్రయాణికులు నిత్యం ప్రయాణిస్తుంటారని ఆకస్మికంగా వాహనాలు అదుపుతప్పితే ట్రాన్స్‌ఫార్మర్‌ను ఢీకొట్టే అవకాశం ఉంది. కావున విద్యుత్‌శాఖ అధికారులు స్పందించి ఎలాంటి ప్రాణ నష్టం జరగక ముందే ట్రాన్స్‌ఫార్మర్‌కు బలమైన కంచె ఏర్పాటు చేయాలని గ్రామస్తులు, ప్రయాణికులు కోరుతున్నారు.

# బడిబాట కార్యక్రమం విజయవంతం చేయాలి: ఎంపీడీఓ

**ఆలేరు ప్రభాతవార్త:**

బడి పాట కార్యక్రమము విజయంతం చేయాలని ఆలేరు ఎంపీడీవో సత్య ఆంజనేయ ప్రసాద్ అన్నారు. శుక్రవారం ఆలేరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈనెల 6 నుండి 19వ తేదీ వరకు బడిబాట కార్యక్రమ నిర్వహణ గురించి ప్రభుత్వ సూచనలపై చర్చించి, అన్ని గ్రామాల్లో బడిబాటలో పిల్లలందరిని పాఠశాలలో చేర్చుటకు గ్రామ కమిటీల ఆధ్వర్యంలో తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో



ఎంపీడీఓ, ఎపీఎం, మండల నోడల్ అధికారి, మండల సమాఖ్య చైర్మెన్, అన్ని పాఠశాలల హెచ్‌ఎంలు, విఓలు, ఏపీసీ స్కూల్ చైర్మన్‌లు పాల్గొన్నారు.

# గ్రూప్ - I పరీక్ష నిర్వహణ ఏర్పాట్లు పూర్తి

**జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే**



**భువనగిరి ప్రభాతవార్త:**

పారదర్శకమైన ప్రశాంత వాతావరణంలో గ్రూప్-1 పరీక్షకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని జిల్లా కలెక్టరు హనుమంత్ కే.జెండగే తెలిపారు. శుక్రవారం ఆయన డిప్యూటీ పోలీసు కమీషనర్ రాజేష్ చంద్రతో కలిసి కలెక్టరేట్ మీటింగ్ హాలులో విద్యుత్, మెడికల్, ఆర్టీసీ, పోలీసు, మున్సిపల్ తదితర సంబంధిత శాఖల అధికారులు, చీఫ్ సూపరింటెండెంట్లు, ఇన్విజీలేటర్లతో జరిగిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. చీఫ్ సూపరింటెండెంట్ల పర్యవేక్షణలో గ్రూప్-1 పరీక్ష నిర్వహించబడుతుందని, డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్లు పరీక్షా కేంద్రంలో కావలసిన అన్ని ఏర్పాట్లను నిర్వహిస్తారని, స్క్రైబ్‌ల ఏర్పాటు, కేంద్రంలో సీఇంగ్ అరేంజెన్మంట్లు, ప్రశా పత్రాల ప్రోటోకాల్‌ను పర్యవేక్షిస్తారని తెలిపారు. పరీక్ష కేంద్రంలో పరీక్ష నిర్వహణను ఇన్విజిలేటర్లు జాగ్రత్తగా పరిశీలించాలని, పరీక్షా సమయం పూర్తయ్యేంత వరకు ఎవరినీ బయటకు పంపకూడదని తెలిపారు. డిప్యూటీ పోలీసు కమీషనర్ రాజేశ్ చంద్ర మాట్లాడుతూ.. పరీక్ష నిర్వహణలో పటిష్టమైన పోలీసు బందోబస్తు ఉంటుందని, ట్రాఫిక్ నియంత్రణ పక్కాగా ఉంటుందని, కేంద్రాల వద్ద పార్కింగ్ స్థలాలను గుర్తించడం జరిగిందని, అక్కడ మాత్రమే అభ్యర్థులు తమ వాహనాలను పార్కింగన చేయాలని, అలాగే పరీక్షా సమయంలో పరీక్షా కేంద్రాల చుట్టుపక్కలా ఎలాంటి మైక్ శబ్దాలు లేకుండా చీఫ్ సూపరింటెండెంట్లు ముందు రోజే తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎన్నికల ఏర్పాట్ల లాగానే గ్రూప్-1 పరీక్ష ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి కె.నారాయణ రెడ్డి, రీజనల్ కోఆర్డినేటర్ బాలాజీ, కలెక్టరేటు విభాగం సూపరింటెండెంట్ పార సింహ్మారెడ్డి, మాస్టర్ ట్రైనర్స్ నర్సిరెడ్డి, హరినాథ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బడిబాటలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

**బడిబాటను ఆకస్మికంగా తనిఖీ చేసిన డీఈఓ అశోక్**



**కోదాడ ప్రభాతవార్త:**

విద్యార్థుల నమోదే లక్ష్యంగా బడిబాటలో ఉపాధ్యాయులు భాగస్వాములు కావాలని సూర్యాపేట జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ అన్నారు. శుక్రవారం మున్సిపల్ పరిధిలోని శ్రీరంగాపురంలో బడిబాట కార్యక్రమాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉపాధ్యాయుల ద్వారా విద్యార్థుల నమోదును అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అమలయ్యే సంక్షేమ పథకాలపై తల్లిదండ్రులకు అవగాహన కలిపంచాలన్నారు. రోజువారీగా విద్యార్థుల నమోదు వివరాలను మండల విద్యాధికారి ద్వారా జిల్లా విద్యాశాఖ కార్యాలయానికి పంపాలన్నారు. బడిబాటలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అమ్మ ఆదర్శ కమిటీలు బడిబాట నమోదులో సహకారం అందించాలన్నారు. పాఠశాలలు పున: ప్రారంభమయ్యే నాటికి అమ్మ ఆదర్శ కమిటీల పనులు పూర్తి చేయాలన్నారు. పాఠ్య పుస్తకాలు విద్యార్థుల దుస్తులు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు భానుమతి, కళావతి తదితరలు పాల్గొన్నారు.

# అదుపుతప్పి పడిపోయిన డీజిల్ ట్యాంకర్

**ప్రభాతవార్త బొమ్మలరామారం:**

అదుపు తప్పి డిజిల్ ట్యాంకర్ పడిపోయిన సంఘటన శుక్రవారం మండలంలోని పెద్ద పర్వతాపూర్ గ్రామంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే కర్ణాటక నుండి మండలంలోని ఎక్స్బ్యాస్ కంపెనీకి చెందిన డిజిల్ సప్లై చేయడానికి వచ్చిన హెచ్పీసీఎల్ ట్యాంకర్ అదుపుతప్పి పడిపోవడంతో డీజిల్‌ను అదే గ్రామానికి చెందిన ప్రజలు క్యాన్లతో డీజిల్‌ను తీసుకెళ్లారు. అదుపు తప్పి పడిపోవడంతో పెను ప్రమాదం తప్పింది అని అక్కడ ఉన్న ప్రజలు తెలిపారు.



## టీజీపీఎస్సీ గ్రూప్ - I పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు

# సరైన జాగ్రత్తలు తీసుకోవాలి

జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే

భువనగిరి ప్రభాతవార్త:
టీజీపీఎస్సీ గ్రూప్ - 1 పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు సరైన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే అభ్యర్థులను కోరారు. రేపు ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పరీక్ష జరుగుతుందని, పరీక్ష కేంద్రములోనికి ప్రవేశించడానికి ఉదయం 9 గంటల నుండి 10 గంటల వరకు అనుమతి ఉంటుందని, ఉదయం 10 గంటల తర్వాత ఒక్క నిమిషం ఆలస్యమైననూ పరీక్ష హాలులోనికి అనుమతించబడరని, పరీక్ష కేంద్రం మెయిన్ గేట్ ఉదయం 10 గంటలకు మూసివేయ బడుతుందన్నారు. పరీక్ష కేంద్రాల గురించి, హాల్ టికెట్ డౌన్ లోడ్ గురించి జిల్లా స్థాయి హెల్ప్ లైన్ నెం.8331997006, 8331997037 సంప్రదించాలని, హాల్ టికెట్‌ను ఆన్లైన్ వెబ్‌సైట్ నుండి డౌన్‌లోడ్ చేసుకోవాలని, హాల్ టికెట్‌ను ఏ4 పేపర్ నందు ప్రింట్ తీసుకోవాలని తెలిపారు. హాల్ టికెట్‌లోని నిర్దేశిత స్థలంలో అభ్యర్థి లేటెస్ట్ ఒరిజినల్ పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోను గమ్‌తో అతికించాలని, అభ్యర్థులు పరీక్ష హాలుకు హాల్ టికెట్‌తో పాటుగా ఆధర్ కార్డు, పాస్ పోర్ట్, పాన్ కార్డ్, ఓటరు ఐడి కార్డు, ఇతర ప్రభుత్వ ఫోటో గుర్తింపు కార్డులలో ఏదో ఒకటి, బ్లూ, బ్లాక్ బాల్ పాయింట్ పెన్‌ను తప్పనిసరిగా తీసుకెళ్లాలని, ఒకేవళ హాల్ టికెట్‌లో ఫోటో సరిగా ముద్రణ కాకపోయినా, లేదా కనిపించనట్లయితే అభ్యర్థి గెజిటెడ్ అధికారి, అభ్యర్థి చివరి చదివిన సంస్థ ప్రిన్సిపాల్ చేత ధృవీకరించబడిన మూడు పాస్ ఫోర్ట్ సైజు ఫోటోలను, అండర్ టేకింగ్ ఫామ్ టీఎస్‌పీఎస్‌సి వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్న ఫార్మాట్‌తో పాటుగా తీసుకురావాలని, ఫోటోలు, అండర్ టేకింగ్ ఫామ్‌ను పరీక్ష హాల్‌లోని ఇన్విజిలేటర్‌కు సమర్పించినట్లయితే అభ్యర్థి పరీక్షకు అనుమతించబడతారని, లేనట్లయితే అభ్యర్థిని పరీక్ష హాల్‌లోకి అనుమతించబడరని తెలిపారు. అభ్యర్థులు పరీక్ష సమయం పూర్తయ్యే వరకు పరీక్ష హాలు నుండి బయటకు వెళ్లేందుకు అనుమతించబడరని, పరీక్ష హాలును వదిలి వెళ్లే ముందు అభ్యర్థి ఓఎంఆర్ ఆన్సర్ షీట్‌ను ఇన్విజిలేటర్‌కు అందజేయాలని, బయోమెట్రిక్ ఇన్విజిలేటర్ ద్వాఆర అభ్యర్థి తన బయోమెట్రిక్‌ను క్యాప్చర్ చేసే వరకు పరీక్ష హాలు నుండి బయటకు అనుమతించబడరని, అభ్యర్థి ఎవరైనా తన బయోమెట్రిక్‌ను ఇవ్వకపోతే వారి ఓఎంఆర్ ఆన్సర్ షీట్ మూల్యాంకనం చేయబడదని తెలిపారు. చేతులకు మెహంది, టాటూలతో పరీక్షకు వెళ్లకూడదని, ఒకవేళ ఉంటే బయోమెట్రిక్ చేయుటకు తంబ్ ఇంప్రెషన్ పడకపోవచ్చునని తెలిపారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు షూస్, సాక్స్ ధరించరాదని, కేవలం చెప్పులు మాత్రమే ధరించాలని, పరీక్షకు హాజరయ్యే అభ్యర్థికి ఒకవేళ చేతులు లేకపోతే సహాయకులు కావాలని ముందుగానే దరఖాస్తు



చేసినవారికి మాత్రమే పరీక్ష కేంద్రం వారు స్క్రైబ్‌ను ఇస్తారని, అనుమతి లేకుండా ఎవరూ సహాయకులను తీసుకురాకూడదని తెలిపారు. అభ్యర్థులు పరీక్షకు కనీసం ఒకరోజు ముందుగా తమ పరీక్షా కేంద్రాన్ని సందర్శించి, పరీక్షా కేంద్రం యొక్క ఖచ్చితమైన ప్రదేశాన్ని తెలుసుకోవాలని కోరారు. పరీక్ష కేంద్రంలోకి వాటర్ బాటిల్ అనుమతించరని, పరీక్ష కేంద్రం వారే త్రాగు నీటి సౌకర్యము కల్పిస్తారని, పరీక్ష కేంద్రంలోకి ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులు, మొబైల్ ఫోన్‌లు, క్యాలిక్యులేటర్లు, చేతి గడియారాలు, హాండ్ బ్యాగ్‌లు, బ్లూటూత్ డివైస్‌లు, పెన్ డ్రైవ్‌లు, రైటింగ్ ప్యాడ్‌లు, తెల్ల కాగితాలు అనుమతించబడవని, పరీక్ష కేంద్రం వద్ద వస్తువులు భద్రపరచడానికి కమిషన్ ఎలాంటి క్లోక్ రూమ్, స్టోరేజీ సౌకర్యం కల్పించలేదని, కాబట్టి అభ్యర్థులు ఇట్టి విషయాన్ని గమనించాలని సూచించారు. పరీక్ష వ్రాసే అభ్యర్థుల సౌలభ్యం కోసం, సమయాన్ని అంచనా వేయడానికి ప్రతి అరగంట పూర్తయిన తర్వాత హెచ్చరిక బెల్ మోగించబడుతుందని తెలియజేస్తూ అభ్యర్థులు ఇట్టి సూచనలు పాటించాలని కోరారు.

## ప్రభుత్వ దవాఖానలపై భరోస కల్పించాలి

యాదాద్రి భువనగిరి డిప్యూటీ డిఎంహెచ్ఓ శిల్పిని



మోటకొండూర్ ప్రభాతవార్త:
మోటకొండూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రజలకు గర్భిణీ స్త్రీలకు ప్రభుత్వ దవాఖానలపై భరోస కల్పించి సాధారణ ప్రసవాలు చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ శిల్పిని అన్నారు. ఆమె శుక్రవారం మోటకొండూర్ పిహెచ్‌సిని ఆకస్మిక తనిఖీ చేశారు. పిహెచ్‌సి సిబ్బంది పనితీరు మెరుగు పర్చుకోవాలని తెలిపారు. ఆశా వర్కర్‌లను, ఏఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్‌పిలతో సంభాసించారు. ఆసుపత్రిలో రికార్డులను తనిఖీ చేశారు. పిహెచ్‌సి పరిధిలో జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలును సమీక్షించారు. ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ పోర్టల్స్ లో డేటాను అప్‌లోడ్ చేయాలని సూచించారు. వయోజన బిసిజి టీకా గురించి చర్చించారు. ఎన్‌సిడి స్క్రీనింగ్, ఫాలో అప్‌లు ఈనెలలో నిర్వహించే ఆరోగ్య మేళాల గురించి తెలిపారు. తెలంగాణ ఆవిర్భావ దినత్సోవం సందర్భంగా ఆశాలకు నిర్వహించిన క్రీడలలో గెలుపొందిన వారికి ఆశా డే సందర్భంగా డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ శిల్పిని బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయ్, డాక్టర్ మోసెస్ రాజ్, సీహెచ్ఓ నగేష్, హెచ్ఈఓ నర్సయ్య, కృష్ణారెడ్డి, సుగుణ, ఏఎన్ఎంలు, హెల్త్ అసిస్టెంట్‌లు, ఆశాలు పాల్గొన్నారు.

## యాదాద్రి జిల్లాకు అథ్లెటిక్స్ పథకాల పంట

4 గోల్డ్, 8 సిల్వర్, 3 బ్రాంజ్ మెడల్స్

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:
హనుమకొండ జిల్లాలోని జవహర్లాల్‌న నెహ్రూ స్టేడియంలో ఈనెల 6,7వ తేదీలలో నిర్వహించిన రాష్ట్రస్థాయి పురుషులు, మహిళల యూత్ ఛాంపియన్ షిప్ పోటీలలో యాదాద్రి భువనగిరి జిల్లా అథ్లెట్స్ 4 గోల్డ్ మెడల్స్, 8 సిల్వర్ మెడల్స్, 3 బ్రాంజ్ మెడల్స్‌తో మొత్తం 15 పథకాలను సాధించి రాష్ట్రస్థాయిలో ముందు వరుసలో నిలిచారని, జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి పోతంశెట్టి వెంకటేశ్వర్లు, కోనేటి గోపాల్‌లు తెలిపారు. రాష్ట్ర స్థాయి పథకాలు సాధించిన క్రీడాకారులను శుక్రవారం తెలంగాణ రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షులు స్టాన్లీ జోన్స్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సారంగపాణి, జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షులు పోతంశెట్టి వెంకటేశ్వర్లు, జిల్లా కార్యవర్గం అభినందించారని జిల్లా



అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కోనేటి గోపాల్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. క్రీడాకారులు సాధన చేస్తే విజయం సొంతమవుతుందన్నారు. క్రీడాకారులను తీర్చిదిద్దుతున్న కోచ్ కోనేటి గోపాల్‌ను వారు అభినందించారు. సాధించిన పథకాలు మల్లిక 10000మీ గోల్డ్, 5000మీ సిల్వర్, సునీల్ 5000మీ సిల్వర్, 1500మీ సిల్వర్, సచిన్ డిస్కస్ త్రో గోల్డ్, చంద్రశేఖర్ ప్రసాద్ స్టీపుల్ చేజ్ సిల్వర్, నిఖిత 400మీ, 400 హార్డిల్స్ గోల్డ్, ప్రదీప్ హ్యామర్ త్రో సిల్వర్, బుచ్చమ్మ షాప్ ఫుట్ సిల్వర్, ఉషారాణి 1500మీ బ్రాంజ్ మెడల్, పవన్ రాజ్ 150మీ గోల్డ్, రాహుల్ డిస్కస్ త్రో సిల్వర్ పథకాలు సాధించినట్లు కోచ్ కోనేటి గోపాల్ తెలిపారు.

## యువత ఉపాధి అవకాశాలు పెంపొందించుకోవాలి

ప్రభుత్వ విఫ్



ఆలేరు ప్రభాతవార్త:
యువత ఉపాధి అవకాశాలు పెంపొందించుకొని ఆర్థికంగా ఎదగాలని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్య అన్నారు. శుక్రవారం ఆలేరు పట్టణ కేంద్రంలో బిట్టు డిజిటల్ ఫ్లెక్సీ ప్రింటింగ్ ప్రెస్‌ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉద్యోగాలు రాలేదని యువత నిరాశపడకుండా స్వయం ఉపాధి ద్వారా మార్కెట్‌లో ఉన్న అవకాశాలు అందుపుచ్చుకొని వృద్ధిలోకి రావాలన్నారు.

బిట్టు డిజిటల్ ప్రింటింగ్ ప్రెస్ యజమాని పాకాల దీక్షిత్ పాల్‌ను ఈ సందర్భంగా అభినందించారు. ఆలేరు ప్రాంత ప్రజలందరూ ఆలేరు వ్యాపార అభివృద్ధి కొరకు భువనగిరి, జనగాం లాంటి ప్రదేశాలకు వెళ్లకుండా స్థానికలను ప్రోత్సహించాలన్నారు. దీక్షిత్ పాల్ మాట్లాడుతూ.. మావద్ద ఫ్లెక్సీ ప్రింటింగ్, ఫోటో ఫ్రేమ్స్, విసిటింగ్ కార్డ్స్‌పై నైల్ ప్రింటంగ్, స్టిక్కర్ ప్రింటింగ్, క్లాత్ ప్రింటింగ్ లాంటి సేవలు ఆలేరు ప్రాంత వినియోగదారులకు అందుబాటు ధరల్లో తయారుచేసి ఇస్తామన్నారు.

జనగామ, భువనగిరి ప్రాంతాలకు వెళ్లకుండా అక్కడి రేట్లకే ఇక్కడ కావలసిన మా సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.. ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, ఏండే రీఛార్జ్, పాకాల కిష్టాఫర్, పాస్టర్లు సంపత్ కుమార్, రత్నాకర్ కిష్టాపర్, సత్యం పాల్ రెడ్డి, దేవిడ్ రాజు, పట్టణ అధ్యక్షులు ఎంఏ.ఏజాజ్, కలకుంట్ల లోకేష్, కట్టగముల సాగర్ రెడ్డి, నీలం వెంకటస్వామి, ముదిగొండ శ్రీకాంత్, ఎండి.బాబా, శ్రీనివాస్ రెడ్డి, ప్రకాష్, ఆలేటి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## యువత స్వయం ఉపాధి అలవర్చుకున్నప్పుడే అభివృద్ధి సాధ్యం



తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్

తుంగతుర్తి, జూన్ 7 ప్రభాతవార్త:
యువత వ్యాపార రంగంలో రాణించినప్పుడే అభివృద్ధి సాధ్యపడుతుందని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో తూర్పుగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు గుండగాని గోపాల్‌గౌడ్ కుమారుల నూతన ఎలక్ట్రికల్ శానిటేషన్ షాపును ప్రారంభించి మాట్లాడారు. యువత ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు అందివచ్చిన ప్రతీ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని అభివృద్ధిలోకి రావాలని కోరారు. వ్యవసాయ గృహోపకరణ సంబంధించిన వస్తువులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం గిరిజన గురుకుల పాఠశాలలో సీఈసీ, బైపీసీ గ్రూపులలో తక్షణమే విద్యార్థులను చేర్చుకోవాలని గురుకుల ప్రిన్సిపాల్ సెక్రటరీతో ఫోన్‌లో సంభాషించి తక్షణమే సమస్యను పరిష్కరించారు. విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఎమ్మెల్యేకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కా ంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు దొంగరి గోవర్ధన్, ఒరుగంటి సత్యనారాయణ, పెండం రామ్మూర్తి, గుడిపూడి నారాయణరావు, మేనేని మాధవరావు, గుండగాని సుధాకర్, కొండరాజు గ్రామశాఖ అధ్యక్షుడు ఉప్పల రాంబాబు, అక్కినపల్లి రాములు, ఉప్పల శ్రీనివాస్, బొంకూరి సుమన్, రంజిత్, జనార్ధన్, బొంకూరి నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# కళ్లేపల్లి బంగారు మైసమ్మ దేవాలయంలో బహిరంగ వేలం పాట

*మిర్యాలగూడ, జూన్ 7 ప్రభాతవార్త*

దామరచర్ల మండలంలోని కళ్లేపల్లి బంగారుమైసమ్మ తల్లి దేవస్థానం వద్ద విక్రయాల కోసం శుక్రవారం జరిగిన బహిరంగవేలం పాటలుప్రశాంతంగా ముగిశాయని దేవాలయ కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి తెలిపారు. ఏడాది పరిమితిలో వివిధ రకాల వస్తువులవిక్రయాలు, సేకరణల కోసం ప్రతి ఏడాది అనవాయితీగా నిర్వహించే బహిరంగ వేలం పాటలను దేవాదాయ ధర్మాదాయశాఖ ఇన్స్‌పెక్టర్ రమేష్ పరిశీలకులుగా దేవాలయ ప్రాంగణంలో నిర్వహించారు. కొబ్బరికాయలు అమ్ముకునే హక్కు రూ.17లక్షల 80వేలకు రాళ్లవాగుతండాకు చెందిన ధీరావత్ పున్నానాయక్ దక్కించుకోగా, పూలు అమ్ముకునే హక్కు కళ్లేపల్లి గ్రామానికి చెందిన మాలోతు భీమానాయక్ 2లక్షల 22వేలకు , లడ్డు ప్రసాదాలుఅమ్ముకునే హక్కు కళ్లేపల్లి గ్రామానికి చెందిన మాలోతు రవినాయక్ రూ.6లక్షల 70వేలకు దక్కించుకున్నారు. వేలం పాటల ద్వారా దేవాలయానికిరూ.26.72లక్షల అదాయం సమకూరినట్లు, గత ఏడాదితో పోలిస్తే 4.57లక్షలు అదనంగా వచ్చిందని కొండారెడ్డి తెలిపారు.కాగా దున్నపోతులు సమకూర్చుకునే హక్కు, కొబ్బరి చిప్పలు, తలనీలాలు సేకరించే హక్కులపై నిర్వహించిన వేలం పాటలో గత ఏడాది కంటేతక్కువగా



అదాయం రావడంతో వాటిని రద్దు చేసి తిరిగి ఈనెల 14న వేలం పాటలు నిర్వహించినున్నట్లు ఈవో, దేవాలయ చైర్మన్ ధీరావత్‌భాష్యానాయక్‌లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అలయ కమిటి సభ్యులు భీమ, సోమయ్య, జానకిరాములు, తాజా మాజీ సర్పంచ్ జనార్ధన్‌నాయక్,ఎంపిటిసి ధీరావత్ శారదాపాచ్చునాయక్, వాడపల్లి ఎస్ఐ ఇరుగు రవికుమార్, పూజారులు ధీరావత్ వెంకటేశ్వర్లు, రాంమోహన్, దస్య, ఎర్రా నాయ క్,కోట ేష్,లింగానాయక్, మేఘు, వాగ్యా తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనుల వద్ద బడి బాట

## ప్రభుత్వ పాఠశాలలపై ఉపాధి

### కూలీల్లో చైతన్యం చేస్తున్న ఉపాధ్యాయులు

*నేరేడుచర్ల జూన్ 7 ప్రభాతవార్త*



రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన బడి బాట కార్య క్రమంలో భాగంగా శుక్రవారం నేరేడుచర్ల మండలం పెంచికల్‌దిన్న గ్రామంలో ఉపాధి హామీ పని చేసుకుంటున్న కూలీలవద్దకు ఉపాధ్యాయులు వెళ్లి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించాలని చైతన్యం చేస్తూ ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్.శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్యను అభ్యసించవచ ్చని, పాఠశాలలో నాణ్యమైన విద ్యను అంది స్తామని, డిజిటల్ బోర్డులు ఉపయోగించి విద్యార్థులకు అర్థమయ్యే విధంగా ఆంగ్ల మాధ్యమంలో బోధిస్తామన్నారు. పాఠశాలలోని విద్యార్థులు వివిధ క్రీడల్లో రాష్ట్రస్థాయిలో ఎంపిక అయ్యారని, దాతల సహకారంతో కంప్యూటర్ విద్యను అందిస్తున్నామన్నారు. బాగా చదివే విద్యార్థులకు దాతల ద్వారా నగదు ప్రోత్స హాలు అందిస్తూ నోట్ పుస్తకాలు, పాఠ్య పుస్తకాలు, ఏకరూప దుస్తులు, నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందిస్తుందని తదితర అన్ని సౌకర్యాలు ఉన్న ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులను చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెంచికల్‌దిన్న ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిరికొండ అనిల్‌కుమార్, ఉపాధ్యాయులు టి.రాఘవరెడ్డి, ఎ.వెంకటేశ్వర్లు, కె.ఆర్.శ్యాంసుందర్, బి.హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు నేరేడుచర్లలో విద్యుత్ సరఫరాలో అంతరాయం

*నేరేడుచర్ల జూన్ 7 ప్రభాతవార్త*

నేరేడుచర్ల మున్సిపాల్టీ పరిధిలో రహదారి విస్తరణ పనుల్లో భాగంగా ఈనెల 8న శనివారం ఉదయం 8గం.ల నుండి 11గం.ల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ట్రాన్స్‌కో ఏఈ పందిరి శ్రీనివాస్ శు క్రవారం సాయంత్రం ఒక ప్రకటనలోతెలిపారు. స్థానిక జాన్‌పహాడ్ రోడ్డులో రహదారి విస్తరణలో భాగంగా నేరేడుచర్లటౌన్ 1 ఫీడర్ కింద మజీద్ పక్కన, ఎస్సార్ ఫ్రైడ్ ఏసి ఫంక్షన్ హాల్ పక్కన ఉన్న ట్రాన్స్‌ఫార్మర్స్ పరిదిలోని ఎల్‌టి లైన్ విద్యుత్ స్థంబాలు మార్పు పనులు చేపడుతున్నందున ఉదయం 8గం.ల నుండి మధ్యాహ్నం 11గం.ల వరకు విద్యుత్ అంతరాయం కలుగుతుందని వినియోగదారులు సహకరించాలని కోరారు.

# నడిరోడ్డుపై యువకుల వీరంగం

## ఓ యువకునిపై విచక్షణారహితంగా దాడి

*మిర్యాగూడ, జూన్ 7 ప్రభాతవార్త*



మిర్యాలగూడ ఒన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ కూత వేటు దూరంలో..నిత్యం రద్దీగా ఉండే రిజిస్ట్రేషన్ కార్యాలయం సమీపంలో యువకులు వీరంగం సృష్టించారు.బర్తడే వేడుకల్లో భాగంగా తలెత్తిన వివాదం నేపథ్యంలో శుక్రవారం స్థానిక రిజిస్ట్రేషన్ కార్యాలయ సమీపంలో ఓ యువకునిపై మరి కొంతమందిదాడికి పాల్పడ్డారు. సుమారు 10 నుండి 15 మంది యువకులు 20 నిమిషాల పాటు భీభత్సం సృష్టించడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు.కొద్ది సేపటికి అనంతరం ఓ బాధిత యువకుని కుటుంబ సభ్యులు రావడంతో ఘర్షణకు తెరపడింది. దాడి సన్నివేశాన్ని కొందరూ వీడియో తీయగా సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది. ఇటీవల హౌసింగ్‌బోర్డులోని జూనియర్ కళాశాల సమీపంలో వాలీబాల్ క్రీడలో బెట్టింగ్ విషయంలో 20మంది యువకులు ఒక యువకునిపై విచక్షణారహితంగా దాడి చేసి గాయపర్చినది మరవక ముందే..మరోసారి యువకులు బహిరంగ దాడులకు దిగడం చర్చనీయాంశంగా మారింది.

# మాలి కాంతారెడ్డిని పరామర్శించిన మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి

*వేములపల్లి ప్రభాతవార్త:*



వేములపల్లి మండల కేంద్రానికి చెందిన మాజీ ఏసీఎస్ చైర్మన్ మాలి సత్తిరెడ్డి ఇటీవల మృతి చెందడం జరిగింది. స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న మాజీ మంత్రి, సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి శుక్రవారం మాలి సత్తిరెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మృతుని కుమారులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాలికాంతారెడ్డి, మాలి వెంకట్ రెడ్డిలతోపాటు కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, పీసీసీ సభ్యులు చిరుమర్రి కృష్ణయ్య, పగిడి రామలింగయ్య యాదవ్, దామరచర్ల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొదిల్ల శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ గంజి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ వార్త

# ఏడు క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం సీజ్

## ఎస్ఐ నరేష్‌కుమార్

*మిర్యాలగూడ, జూన్ 7 ప్రభాతవార్త*



అక్రమంగా నిల్వ చేసిన రేషన్ బియ్యాన్ని శుక్రవారం మిర్యాలగూడ రూరల్ పోలీసులు పట్టుకున్నారు. రూరల్ ఎస్ఐ నరేష్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం. మిర్యాలగూడ మండలం బాదలాపురం గ్రామంలోని బంటు కృష్ణ నివాసంలో రేషన్ బియ్యం నిల్వ ఉంచినట్లుఅందిన విశ్వసనీయ సమాచారం మేరకు దాడులు చేసినట్లు తెలిపారరు. కృష్ణ ఇంట్లో ఏడు క్వింటాళ్ల బియ్యం పట్టుకున్నట్లు చెప్పారు. అయితే తన సొంత సోదరుడైన బంటు వెంకటేశ్వర్లు సమీప గ్రామాల నుండి రేషన్ బియ్యం తక్కువకు కొనుగోలు చేసి అధిక ధరలకు విక్రయించేందుకుతన ఇంట్లో బియ్యాన్ని నిల్వ చేశారన్నారు. ఈ మేరకు బియ్యం స్వాధీనం చేసుకొని ఇరువురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# టిఎస్‌యుటిఎఫ్ అధ్వర్యంలోకుటుంబానికి చేయూత

*మిర్యాలగూడ, జూన్ 7 ప్రభాతవార్త*



గత నెల 25న అనారోగ్యంతో మృతి చెందిన రాష్ట్ర పూర్వ అధ్యక్షులు ఎద్దు ఉపేందర్ కుటుంబానికి టిఎస్‌యుటిఎఫ్ అధ్వర్యంలో ఒక లక్షా 20వేల చెక్కును శుక్రవారం స్థానిక టీచర్స్ భవన్‌లో ఉపేందర్ కుటుంబ సభ్యులకు అందజేసినట్లు టిఎస్‌యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జి.నాగమణి తెలిపారు.ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ సిపిఎస్ పెనుభూతం కారణంగా ఎన్నో కుటుంబాలు రోడ్డునపడ్డాయని, సిసిఎస్‌ను వెంటనే రద్దు చేయాలన్నారు.ఈ కార్యక్రమంల టిఎస్‌యుటిఎఫ్ రాష్ట్ర సోషల్‌మీడియా కన్వీనర్ బక్కా శ్రీనివాసచారి,ఎం.శ్రీనివాస్‌రెడ్డి, చిన్న వెంకన్న, మండల బాధ్యులు కట్ల మధుసూదన్, పాల్వాయి శ్రీనివాస్, ఎం.ప్రతాప్‌రెడ్డి, అనంతరెడ్డి, రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గోమాతకు పూజా కార్యక్రమం

*హుజూర్‌నగర్‌రూరల్ జూన్ 7 ప్రభాతవార్త*



హుజూర్‌నగర్ మం డలపరిధిలోని బూరుగడ్డ గ్రామ ంలో వేంచేసియున్న శ్రీఆ దివరాహ లక్ష్మీనరసింహ వేణు గోపాలస్వామి దివ్యక్షేత్రంలో శుక్రవారం గోమాతకు గోపూ జ కార్యక్రమ ం ఘనంగా నిర్వ హి ంచారు. ఈ సందర్భంగా శ్రీగోదా వేణుగోపాల భజన మండలి వారిచే అంగరంగ వైభవంగా భజన కార్యక్రమం చేశారు. ఈ కార్య క్రమంలో ఆలయ ఇంఛార్జ్ కార్యనిర్వహణ అధికారి వెంకట చలపతి, ఆలయ అర్చకులు ముడుంబై హరీష్ కుమారాచార్యులు, ముడుంబై మనోహరాచార్యులు, ఎరగాని గోపాలం, సైదులు, పుష్పావతి, ఆలయ సిబ ్బంది గుమ్మిత గోవిందరెడ్డి, యరగాని కిరణ్‌గౌడ్, యరగాని రమేష్, యరగాని ఉపేందర్, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

త్రిపురారం,7జూన్,ప్రభాతవార్త:

వైద్యో నారాయణ ,వైద్యుడు కనపడే దేవుడని భావిస్తున్న సమాజంలో వైద్యులు సామాజిక స్పృహ కలిగి సేవా ధృక్పధంతో పేదలకు మెరుగైన నాణ్యమైన వైద్య సేవలు అందించాలని సిఎల్పీ మాజి నేత కుందూరు జానారెడ్డి అన్నారు.మండల కేంద్రంలోని నీలాయిగూడకు చెందిన కరుణాకర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన హెల్త్ కేర్ అండ్ డయాగ్నసిస్ట్ సెంటర్‌ను నాగార్జున సాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డి ఎంపిపి అనుముల పాండమ్మ,జెడ్పీటిసి ధనావత్ భారతిలతో కలిసి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య వృత్తిని అభ్యసించి గ్రామీణ ప్రాంతంలో సేవలందించేందకుగాను హాస్పిటల్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు.అనంతరం ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి మాట్లాడుతూ తన సొంత మండల ప్రజలకు కార్పోరేట్ వైద్యం అందించే లక్ష్యంతో అత్యాధునిక వైద్య సదుపాయాలతో అన్నిరకాల సేవలు అందించేందుకు నిర్వాహకులు హాస్పిటల్‌ను ఏర్పాటు చేయడం హర్షణీయమన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి అవిరెండ్ల మట్టయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముడిమాళ్ల బుచ్చిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధనావత్



భాస్కర్ నాయక్,తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి,ఏఎంసి మాజి చైర్మన్‌లు మర్ల చంద్రారెడ్డి,బి.నరేందర్, ఎంపిపి గౌరవ సలహాదారు అనుముల శ్రీనివాస్‌రెడ్డి,మార్తి భారత్‌రెడ్డి,అనంతరెడ్డి,రామ చంద్రయ్య,పామోజు వెంకటాచారి,ఎంపిటిసి గట్టు యాదగిరి ,మాజి సర్పంచ్ కలగాని శ్రవణ్,అనుముల వెంకట్‌రెడ్డి,దానావత్ పద్మ,తదితరులు ఉన్నారు.

# 32 కేంద్రాల్లో గ్రూప్ 1 పరీక్ష

**-హాజరుకానున్న 9725 మంది అభ్యర్థులు**

**-పరీక్ష నిర్వహణకు ఏర్పాట్లు**

**-పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు**

**-అదనపు కలెక్టర్ ప్రియాంక**

ప్రభాతవార్త, సూర్యాపేట:



జిల్లాలో జూన్9న నిర్వహించనున్న తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషనన గ్రూప్ - 1 ప్రిలిమినరీ పరీక్ష సజావుగా, సమర్థవవంతంగా నిర్వహించేలా పటిష్ఠ ఏర్పాట్లు చేపట్టాలని అదనపు కలెక్టర్ సిహెచ్.ప్రియాంక నియమించిన అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో టీఎస్పీఎస్సీ గ్రూప్-1 పరీక్షా నిర్వహణపై డిపార్టుమెంటల్ అధికారులు, చీఫ్ సూపరింటిడెంట్లు, రూట్ అధికారులు, బయో మెట్రిక్ ఇన్విజిలేటర్లు, ఫ్లయింగ్ స్క్వాడ్స్, ఐడెంటిఫికేషన్ అధికారుల శిక్షణ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే, అదనపు కలెక్టర్ సిహెచ్.ప్రియాంక, అదనపు ఎస్పీ ఎం.నాగేశ్వరరావులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. జూన్ 9వ తేదీన ఆదివారం 10 గంటల నుండి 1 గంట వరకు



నిర్వహించనున్న గ్రూప్ - 1 పరీక్ష సజావుగా సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. సూర్యాపేటలో ఏర్పాటు చేయనున్న 32 కేంద్రాల్లో 9725 మంది అభ్యర్థులు పరీక్షను రాయనున్నారని, అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా పరీక్ష కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలని, ముఖ్యంగా నిరంతర విద్యుత్, త్రాగునీరు, టాయిలెట్స్ ఉండాలని సూచించారు. పరీక్ష రోజున వీధుల్లో ఉన్న అధికారులు సమస్యలపై ఉన్నతాధికారుల దృష్టికి తేవాలని, అలాగే నియమించిన అధికారులు నిర్దేశించిన సమయానికి చేరుకోవాలని, ఇప్పటికే అందరికి విధుల నియామక పత్రాలు అందించడం జరిగిందని తెలిపారు. పరీక్షల పర్యవేక్షణకు 32 మంది జిల్లా అధికారులు, 8 మంది ఫ్లైయింగ్ స్క్వాడ్స్, 34 మంది అబ్జర్వర్లు, బయో మెట్రిక్ తీసుకోనుటకు 73 మంది ఇన్విజిలెటర్లులకు విధులు కేటాయించామని, అలాగే 111 మంది ఐడెంటిఫికేషన్ ఆఫీసర్లను నియమించడం జరిగిందని తెలిపారు. తదుపరి ఎస్పీ రాహుల్ హెగ్డే మాట్లాడుతూ.. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షనన అమలులో ఉంటుందని, అలాగే కేంద్రాలకు దగ్గర ఉన్న జిరాక్స్ కేంద్రాలు మూసివేయాలని, అలాగే ప్రతి కేంద్రం వద్ద ఎస్ఐ అలాగే రూట్‌లలో సిఐ విధులు నిర్వహిస్తారని, నిరంతరం అన్ని కేంద్రాలలో పోలీస్ గస్తీ చేపడతామని అన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ముందస్తు చర్యలు తీసుకొనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ నాగేశ్వరరావు, జెడ్పీసీఈఓ వివి అప్పారావు, పిడి మధుసూదన రాజు, డిఎఫ్ఓ సతీష్ కుమార్, డిఈఓ అశోక్, ఎస్వి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, కోఆర్డినేటర్ డాక్టర్ వెంకటేశమ్, డిఎస్పి రవి, పరీక్షల విభాగం పర్యవేక్షకులు పద్మ రావు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పశువుల రవాణాకు ప్రామాణిక పత్రాలు ఉండాలి

ప్రభాతవార్త, సూర్యాపేట:

పశువుల రవాణాకు నిర్ధారిత ప్రామాణిక పత్రాలు ఉండాలని జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీ సిహెచ్ ప్రియాంక తెలిపారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో పశుసంవర్ధక శాఖ, రవాణా శాఖ, పోలీస్ శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బక్రీద్ పండుగ సందర్భంగా పశువుల రవాణా విషయంలో అవసరమైన అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని, ఆవులు, ఆవు దూడలను రవాణా చేసే వారిపై కఠిన చర్యలు చేపట్టాలని, పశువుల రవాణా చేసే ప్రతి వాహనానికి తగు నిర్ధారిధిగా ప్రామాణిక పత్రాలు ఉండాలని, వీటిని తప్పకుండా పరిశీలించాలని వారు తెలిపారు. పోలీసులు పశుసంవర్ధక అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. పశువుల రవాణాకు సంబంధించి ప్రతి జిల్లా, ఇతర రాష్ట్రాల సరిహద్దు వద్ద ప్రత్యేక పోస్టులు ఏర్పాటు చేయాలని, రవాణా అయ్యే పశువుల విసంలో నియమ నిబంధనలు క్షుణ్ణంగా పరీక్షించాలని తెలిపారు. చెక్ పోస్టల వద్ద పశుసంవర్ధక అధికారులు అందుబాటులో ఉండేలా చూడాలని తెలిపారు. పశువులు రవాణా చేసే వాహనంలో అన్ని సౌకర్యాలు పరిశీలించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ నాగేశ్వరరావు, డిఎస్పీ రాములు, పశుసంవర్ధక అధికారి కుమారస్వామి, ఎంవిఐ జయప్రకాష్ రెడ్డి, అధికారుల సిబ్బంది పాల్గొన్నారు.



## సూర్యాపేట వార్త

# ఆస్పత్రిలో ఉన్న పేద కుటుంబానికి చెందిన వ్యక్తికి జైశ్రీరామ్ ఫౌండేషన్ సాయం

వలిగొండ ప్రభాతవార్త:



ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రాజాపేట గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన దొంతి మహేష్‌కు ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం జై శ్రీరామ్ ఫౌండేషన్ తరపున శుక్రవారం ఆర్థిక సాయం అందించారు. మండల ప్రజలు, స్నేహితుల సహకారంతో రూ.60,603 ఆర్థిక సహాయం చేసారు. ఈ కార్యక్రమంలో ఊట్కూరి అశోక్ గౌడ్, కుమ్మరి లక్ష్మణ్, చింతల కృష్ణ, సంగెం మధు, ఎర్రగోకుల వినోద్, కోయ మధు, ఎర్రగోకుల కృష్ణ, చింతల దేవదాసు, భరత్, ప్రశాంత్, అభయ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు. బాధిత కుటుంబ సభ్యులు, పలువురు జైశ్రీరామ్ ఫౌండేషన్ సభ్యులకు, దాతలకకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు

# తుక్కాపురంలో రెండు ఇళ్లలో చోరీ

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:




భువనగిరి మండలంలోని తుక్కాపురం గ్రామంలో గురువారం రాత్రి రెండు ఇండల్లలో చోరీకి పాల్పడిన సంఘటన గురువారం రాత్రి చోటుచేసుకుంది. బాధితులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామంలోని గోపగాని నవీన్, జనగం వీరమ్మల ఇండ్లలో గుర్తుతెలియని దుండగులు చొరబడి నవీన్ భార్య మెడలోని 4 తులాల పుస్తెలతాడు, జనగాం వీరమ్మ ఇంట్లో బీరువాను పగలగొట్టి అందులో ఉన్న 20 తులాల వెండి పట్టగొలుసులు, 20 తులాల వెండి కాళ్ల కడియాలు, 3 తులాల గుండ్లు, 25వేల నగదు, ఎత్తుకెళ్లినట్లు గుర్తించిన బాధితులు శుక్రవారం పోలీసులకు సమాచారం ఇవ్వగా గ్రామానికి చేరుకున్న పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్సై వి.సంతోష్ కుమార్ తెలిపారు.

# విద్యుత్ సరఫరాకు అంతరాయం

హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 7 ప్రభాతవార్త

నేడు హుజూర్‌నగర్‌టౌన్‌లో కొన్ని ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని ఏఈ రాంప్రసాద్ తెలిపారు. హుజూర్‌నగర్-మఠంపల్లి బైపాస్ రోడ్‌విస్తరణ పనుల్లో భాగంగా నూతన విద్యుత్ స్థంబాలు ఏర్పాటు చేస్తుండటం వల్ల రెడ్డిబజార్, అంబేద్కర్ కాలనీ, మఠంపల్లి బైపాస్ రోడ్డు, లక్కవరం రోడ్డు, అనుములగూడెం ఏరియాల్లో ఉదయం 8గం.ల నుండి మధ్యాహ్నం 2గం.ల వరకు విద్యుత్ సరఫరా అంతరాయం ఏర్పడుతుందని వినియోగదారులు గమనించాలనికోరారు.

# సరస్వతీ పుత్రునికి ఘన సన్మానం



**రాజాపేట ప్రభాతవార్త:**

రాజాపేట మండల కేంద్రంలోని సామాన్య కుటుంబానికి చెందిన సరస్వతీపుత్రుడు రంగ భార్గవ్ రాజు గౌడ్ ఎంసెట్ నీట్ ప్రవేశ పరీక్షల్లో అత్యుత్తమ ర్యాంకు సాధించి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాడు. శుక్రవారం ఈ సందర్భంగా రాజాపేటలోని మహిమాన్విత కోరిన కోరికలు తీర్చే శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో ఘన సన్మానం చేశారు. రంగ నరసింహులు లక్ష్మి దంపతుల కుమారుడైన రంగ భార్గవ్ రాజు గౌడ్ ఎంతో శ్రమించి పట్టుదలతో అనుకున్న లక్ష్యాన్ని సాధించాడు. ఎంసెట్‌లో 4000 ర్యాంకు, నీట్‌లో 626 మార్కులు సాధించి అందరి ప్రశంసలు పొందాడు. పేద సామాన్య కుటుంబంలో జన్మించిన ఆయన తల్లిదండ్రుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా సరస్వతీ పుత్రునిగా నిరూపించుకున్నాడు. సెలవుల సమయంలో ఇంటికి వచ్చిన సందర్భాల్లో తమ తల్లిదండ్రులు చేస్తున్న వృత్తిలో హోటల్‌లో సాయం చేస్తాడు. తల్లిదండ్రుల నమ్మకాన్ని, తన లక్ష్యాన్ని సాధించిన రంగ భార్గవ్ రాజు గౌడ్ సొంత గ్రామమైన పాముకుంటకు, రాజాపేట మండలానికి ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చాడు. ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ వేద ఆశీర్వచనం చేసి శ్రీ స్వామివారి శేష వస్త్రంతో సత్కరించారు. అభినందించారు. రాజాపేట మండల ఫోటోగ్రాఫర్ల సంఘం అధ్యక్షులు, రాజాపేట మండల జర్నలిస్టు అసోసియేషన్ ప్రెస్ ఫోటోగ్రాఫర్ బిర్రు శ్రీను, భాగ్యలక్ష్మి దంపతులు చేనేత శాలువాతో సత్కరించారు. ఆయల అభివృద్ధి సేవా కమిటీ సభ్యులు నంగునూరు రాజు సన్మానించారు. ఎందరో సామాన్య పేద కుటుంబాలకు ఈ ఉత్తమ విద్యార్థి ఆదర్శ ప్రాయుడయ్యాడు. లక్ష్మీ కటాక్షం లేకున్నా సరస్వతీ కటాక్షం ఉంటుందని మట్టిలో మాణిక్యమైన రంగ నర్సింలు భాగ్య దంపతుల కొడుకు మరోసారి నిరూపించాడు. రాజాపేట మండల జర్నలిస్టు అధ్యక్షుడు ఉప్పల రమేష్, అన్ని పార్టీల నాయకులు, యువకులు, ఉపాధ్యాయుల సంఘాల వారు, ఉద్యోగస్తులు, పలువురు ప్రముఖులు అభినందించారు.




# అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

**ఆలేరు ప్రభాతవార్త:**




అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని, ప్రైవేట్ విద్యా సంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలి ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కాసుల నరేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణ కేంద్రంలో ఎంఈఓ కార్యాలయంలో ఎంఐఎస్ కోఆర్డినేటర్ చైతన్య వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పట్టణంలో కొన్ని ప్రైవేట్ పాఠశాలలు విద్యార్థుల తల్లిదండ్రుల నుండి అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని, విద్యా హక్కు చట్టం ప్రైవేట్ పాఠశాలలో అమలు చేసి పేద విద్యార్థులకు 25శాతం సీట్లు కేటాయించాలని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రైవేట్ పాఠశాలలో వసూలు చేస్తున్న ఫీజులని నోటీస్ బోర్డు మీద పెట్టాలని, అలాగే అందులోని స్టాఫ్‌ల అర్హతలను డిస్ ప్లే పెట్టాలని, పాఠశాలలో ఫైర్ సేఫ్టీ శానిటేషన్ కచ్చితంగా ఉండాలని అనుమతులు లేకుండా పాఠశాలను నడుపుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కందుల నాగరాజు, మండల ఉపాధ్యక్షులు కాముని సభ్యులు ప్రదీప్, వేణు, సాధం శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ చట్ట రక్షణకై 10న జరుగు రాష్ట్ర సదస్సు జయప్రదం

**వలిగొండ ప్రభాతవార్త:**



ఉపాధి హామీ చట్ట రక్షణ కోరుతూ ఈనెల 10వ తేదీన హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని కోరుతూ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కర్యాదర్శి సిర్పంగి స్వామి మాట్లాడుతూ.. గ్రామీణ ఉపాధి హామీ చట్టం అనేక పోరాటాల ద్వారా ఏర్పడిందని, చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం అనేక ప్రయత్నాలను చేస్తుందన్నారు. చట్ట రక్షణ కోసం, తెలంగాణ రాష్ట్రంలోని ఉపాధి హామీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేసేందుకు రాష్ట్రస్థాయి సదస్సును నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సదస్సుకు రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క, అకిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ సహాయ కార్యదర్శి రాజ్యసభ సభ్యులు శివ దాసన్, అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి.వెంకట్ ముఖ్య వక్తలుగా హాజరవుతారని అన్నారు. ఉపాధి హామీ చట్టంలో గతంలో ఉన్న పద్ధతులను తీసివేస్తూ నూతన పద్ధతులను అవలంబిస్తూ కూలీలు పనులకు రాకుండా కొర్రీలు పెడుతున్నది. రెండు పూటలా ఫోటోలు అప్లోడ్ చేస్తేనే వేతనాలు ఇస్తామని వేధింపులకు గురిచేస్తుంది. పనిచేసిన కూలీలకు వారం వారం డబ్బులు ఇవ్వకుండా నెలల తరబడి పెండింగ్‌లో ఉంచడంతో కూలీలు తగ్గడం వల్ల చట్టాన్ని రద్దు చేయాలని దురుద్దేశంతో ప్రభుత్వం ఉన్నది. రోజు కూలి రూ.600 ఇచ్చి 200 పని దినాలు కల్పించాలని, వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్ చేస్తుంది. ఈ సదస్సులో వ్యవసాయ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయం సంఘం మండల కార్యదర్శి కలుకూరి రామచందర్, వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు కదంగట్ల సాయిరెడ్డి, కొండూరి సత్తయ్య, గండికోట నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు విత్తనాల కొరత తీర్చి పంట సహాయము వెంటనే విడుదల చేయాలి

## -సీపీఎం డ్రాష రామిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ

**భువనగిరి రూరల్,ప్రభాతవార్త:**




పట్టణంలోని సుందరయ్య భవణలో శుక్రవారం మండల కార్యదర్శి వర్గ సభ్యులు కొండ అశోక్ అధ్యక్షతన మండల కమిటీ సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొండమడుగు నర్సింహ పాల్గొని మాట్లాడుతూ.. వానకాలము రైతులు విత్తనాలు పెట్టే సీజన్ వచ్చినా నేటికి సన్న రకం వరి విత్తనాలు అందుబాటులో లేకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, రైతులకు కావలసిన పత్తి విత్తనాలు కూడా దొరకడం లేదని, ఇప్పటికైనా ప్రభుత్వం అన్ని రకాల విత్తనాలు రైతులకు అందుబాటులో ఉండే విధంగా చూడాలని, నకిలీ విత్తనాల విక్రయాలపై నిఘా ఉంచాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీపీఎం మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ, మండల కార్యదర్శి వర్గ సభ్యులు పల్లెర్ల అంజయ్య, ఎదునూరి మల్లేశం, అన్నంపట్ల కృష్ణ, మండల కమిటీ సభ్యులు సిలివేరు ఎల్లయ్య, ఎల్లంల వెంకటేష్, జిట్టా అంజిరెడ్డి, అబ్దుల్లాపురం వెంకటేష్, కొండాపురం యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచాలి

**తుర్కపల్లి ప్రభాతవార్త:**



ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచాలని సీఎంఓ పెసరు లింగారెడ్డి అన్నారు. శుక్రవారం బడిబాట కార్యక్రమంలో భాగంగా తుర్కపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల చైర్మన్ సమన్వయంతో పనిచేసి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచాలని అన్నారు. తుర్కపల్లి గ్రామంలోని విద్యార్థుల వద్దకు వెళ్లి ప్రైవేట్ పాఠశాలలో చదివే విద్యార్థులు అందరూ ప్రభుత్వ పాఠశాలలో చేరాలని, ప్రభుత్వ పాఠశాలలో ఉన్నటువంటి మౌలిక వసతుల గురించి వివరించారు. అనుభవం కలిగిన ఉపాధ్యాయులు ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆర్.శ్రీనివాస్, ఉపాధ్యాయులు, మంజుల, సిఆర్పిలు పాల్గొన్నారు.

# రాజాపేట మండలంలో చెరువులు కుంటల స్థలాలు ఆక్రమణ

## -స్పందించని అధికారులు

**రాజాపేట ప్రభాతవార్త:**



రాజాపేట మండలంలో ఐబి పరిధిలోని ప్రభుత్వ కుంటలు చెరువులు అన్యాక్రాంతానికి గురవుతున్నాయి. నమిల గ్రామ పరిధిలో ఉన్న కుంట స్థలాన్ని రియల్ ఎస్టేట్ వ్యాపారి కబ్జా చేసుకొని దర్జాగా ఫెన్సింగ్ చేశారు. శుక్రవారం ఇట్టి విషయాన్ని రైతులు అధికారులకు ఫిర్యాదు చేశారు. కుంట స్థలం అక్రములతో పాటు సంబంధిత కాలువను కూడా పూడ్చివేశారు. దీంతో కుంటలోకి నీరు రావడం కష్టతరంగా మారడంతో పాటు కాల్వల ద్వారా వెళ్లే నీరు పంట పొలాలను ముంచేత్తే పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఇలా మండలంలోని అన్ని గ్రామాల పరిధిలో ఉన్న కుంటల చెరువుల పరిస్థితి ఇదేవిధంగా ఉందని రైతులు చెబుతున్నారు. నమిల కుంట కబ్జా విషయంపై సంబంధిత వ్యక్తిని వివరణ కోరగా తాను కుంట స్థలాన్ని కబ్జా చేయలేదని, తాను కొనుగోలు చేసిన ఎకరం స్థలం పరిధిలో ఫెన్సింగ్ చేసినట్లు వివరించారు. అధికారులు వెంటనే స్పందించి మండలంలోని అన్ని కుంటలు చెరువుల స్థలాల ఆక్రములపై సర్వేలు చేసి చర్యలు తీసుకొని ప్రభుత్వ పరిధిలోని రైతులకు అవసరమయ్యే కుంటలు చెరువులను సరంక్షించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

# ప్రభుత్వ విద్యాసంస్థల బలోపేతానికి ప్రజా ప్రతినిధులు కృషి చేయాలి

### పౌర స్పందన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కె.ఎ.మంగ

*హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 7 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అన్ని ప్రభుత్వ విద్యా సంస్థల బలోపేతానికి ప్రజా ప్రతినిధులంతా కలిసి కట్టుగా కృషి చేయాలని తెలంగాణ పౌర స్పందన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కె.ఎ.మంగ అన్నారు. శుక్రవారం హుజూర్‌నగర్‌లో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ తెలంగాణలో పాఠశాలలు, జూనియర్, డిగ్రీ కళాశాలలు బలోపేతం చేయడానికి సర్పంచ్ నుండి ఎమ్మెల్యే, ఎంపి స్థాయి వరకు ఉన్న అందరు ప్రజా ప్రతినిధులు తమ తమ స్థాయిల్లో కృషి చేసి వాటిని అభివృద్ధిలో కి తీసుకు రావలసిన అవసరం ఉందని ఈ సందర్భంగా ఆమె అన్నారు. విద్యా సంస్థల్లో ఉన్న సమస్యల పరిష్కారానికి, సిబ్బంది నియామకానికి అందరు కృషి చేసి పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు ఉచిత చదువు అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. జూన్ 12 నుంచి ప్రారంభమయ్యే పాఠశాలల్లో ప్రాథమిక విద్య నేర్చుకునే విద్యార్థులందరినీ చేర్పించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థలలో ఉన్న అన్ని ఖాళీలను ప్రభుత్వం వెంటనే భర్తీ చేయాలని ఈ సందర్భంగా ఆమె కోరారు. ఈ సమావేశంలో పౌర స్పందన వేదిక సూర్యాపేట జిల్లా అధ్యక్షులు



ఆర్.ధనమూర్తి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు సాముల రాంరెడ్డి, న్యాయవాదులు కాల్వ శ్రీనివాసరావు, ఎంఎస్.రాఘవరావు, చల్లా కృష్ణయ్య, తెలంగాణ పౌర స్పందన వేదిక ప్రాంతీయ కమిటి అద్యక్షులుపిన్నపురెడ్డి వెంకటరెడ్డి, కార్యదర్శి ఆదినారాయణరెడ్డి, డి.బాబూరావు, బి.అరుణ్, టి.ప్రసాద్, పి.నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు గణనీయంగా పెంచాలి

### - జిల్లా సెక్టోరియల్ అధికారులు

*నేరేడుచర్ల జూన్ 7 ప్రభాతవార్త*

ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదును గణనీయంగా పెంచడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా సెక్టోరియల్ అధికారులు వై.రాంబాబు, పి.జనార్ధన్,మండల విద్యాధికారి పి.చత్రునాయక్‌లు అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నేరేడుచర్ల మున్సిపాల్టీలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నేరేడుచర్ల ప్రధానోపాధ్యాయులు బట్టు మధు ఆధ్వర్యంలో ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు నిర్వహిస్తున్న బడి బాట ర్యాలీలో పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందిస్తున్న ఉపాధ్యాయుల బోధనతోపాటు విద్యార్థినీ విద్యార్థులకు ఉచితంగా రెండు జతల యూనిఫాంలు, పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, పోషకాలతో కూడిన మధ్యాహ్న భోజనం, రాగిజావ, డిజిటల్ విద్యాబోధన తదితర సదుపాయాలు, సౌకర్యాలు ప్రభుత్వం అందిస్తుందని ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నేరేడుచర్ల



మున్సిపాల్టీ పరిధి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.రమేష్, దీప్లానాయక్, కె.అనసూర్య, ఉపాధ్యాయులు పి.పద్మావతి, సైదులు, రషీద్, శౌరి, వెంకటేశ్వరరావు, అన్నపూర్ణ, ప్రభాకర్‌రెడ్డి, మాధవి, భవాని, స్రవంతి, శ్రీనివాసరావు, రవి, కృష్ణప్రసాద్, శ్రీధర్, మజీదాబేగం, ప్రసాద్, మాదురి, విజయ, అన్నపూర్ణ,భూదేవి తదితరులు పాల్గొన్నారు.

# కేసుల సత్వర పరిష్కారానికి సహకరించండి

### రెండవ అదనపు జిల్లా న్యాయమూర్తి శ్యాం శ్రీ

*హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 7 ప్రభాతవార్త*

అదనపు జిల్లా న్యాయస్థానంలో పెండింగ్‌లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి న్యాయవాదులు సహకరించాలని హుజూర్‌నగర్ రెండవ అదనపు జిల్లా న్యాయ మూర్తి శ్యాం శ్రీ న్యాయవాదులను కోరారు. ఆమె న్యాయమూర్తిగా పదవీ బాద్యతలు స్వీకరించిన తర్వాత శుక్రవారం మొదటిసారిగా హుజూర్‌నగర్‌కు వచ్చిన సందర్భంగా హుజూర్‌నగర్ కోర్టులో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు శాలువా, పూలమాలలు, బొకేలతో ఆమెకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కేసుల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు. అలాగే వివిధ కేసుల్లో బాధితులకు సత్వరన్యాయం అందించడానికి న్యాయవాదులు తమతో కలిసి రావాలని ఆమె కోరారు. న్యాయస్థానంలో మౌలిక సదుపాయాల ఏర్పాటు, సిబ్బంది కొరత తదితర ఏదైనసమస్యలుంటే తన దృష్టికి తీసుకు రావాలని ఆమె న్యాయవాదులకు ప్రత్యేకంగా సూచించారు. తనకు స్వాగతం పలికిన న్యాయవాదులకు ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు సాముల రాంరెడ్డి, జక్కుల వీరయ్య, న్యాయవాదులు



నారపురాజు శ్రీనివాసరావు, కాల్వ శ్రీనివాసరావు, చనగాని యాదగిరి, అంబటి శ్రీనివాసరెడ్డి, రవికుమార్, రేణుకాదేవి, రమాదేవి, శ్రీలక్ష్మి, చల్లా కృష్ణయ్య, కుక్కడపు సైదులు, నారాయణరెడ్డి, నాగేష్ రాథోడ్, కొట్టు సురేష్, చక్రాల వెంకటేశ్వర్లు, పసుపులేటి వీరు, సైదా హుస్సేన్, సురేష్ నాయక్, శంకర్ నాయక్, వెంకటేష్ నాయక్, ఉప్పల గోపాలకృష్ణ మూర్తి, ఎం.ఎస్.రాఘవరావు, రమణారెడ్డి, ఒట్టికూటి అంజయ్య, చనగాని మహేష్, జక్కుల నవీన్ తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

# ఘనంగా సామూహిక సహస్రనామ కుంకుమార్చనలు

*మేళ్లచెరువు జూన్ 7 ప్రభాతవార్త*

స్థానిక శ్రీదుర్గాదేవి ఆలయంలో అమ్మవారి సన్నిధిన శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో, మహాలక్ష్మిదేవి అమ్మవార్ల సన్నిధిన, శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో, పార్వతి దేవి అమ్మవారి సన్నిధిన శుక్రవారం సందర్భంగా సామూహిక సహస్రనామ కుంకుమార్చనలు, పారాయణములు, పంచామృత అభిషేకములు, హారతులు, దైవనామ స్మరణ భజనలు, గుడి సేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ, భానుకిరణ్ శర్మ, శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, రంగభట్టరాచార్యులు, నల్లాన్ చక్రవర్తుల వెంకట ప్రసాదాచార్యులు, వాసుదేవాచార్యులు, నరగిరినాధుని రంగభట్టరాచార్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.




# విద్యార్థులందరినీ ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలి

### - ఉచిత విద్య, ఉచిత పుస్తకాలు, ఉచిత భోజనం సద్వినియోగం చేసుకోవాలి

**- ఎంపిపి కొట్టె పద్మ సైదేశ్వరరావు**

*మేళ్లచెరువు జూన్ 7 ప్రభాతవార్త*



మండలంలోని రామాపురం గ్రామంలో శుక్రవారం బడి బాట కార్యక్రమాల్లో భాగంగా పుర వీధులల్లో ర్యాలీలు, ఇంటింటి ప్రచారం, కరపత్రాల పంపిణీ నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎంపిపి కొట్టె పద్మ సైదేశ్వరరావు మాట్లాడుతూ తల్లిదండ్రులు విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఒక్క రూపాయి ఫీజు లేకుండా మంచి విద్యార్హత, అంకితభావం, అనుభవజ్ఞులైన, ఉన్నత విద్యావంతులైన ఉపాధ్యాయులచే మంచి నాణ్యవంతమైన విద్యాబోధన, ఉచితంగా మధ్యాహ్న భోజనం, వారంలో మూడు రోజులు గుడ్లు, ప్రతిరోజు రాగిజావ, ఇంకా అనేక రకాల పౌష్టికాహారము లను ఉచితంగా అందించడం జరుగుతుందని, ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, ఉచితంగా ఏక రూప స్కూల్ డ్రస్సులు అందించడం జరుగుతుందని, ప్రతి పాఠశాలలో విశాలమైన తరగతి గదులు, విశాలమైన క్రీడా ప్రాంగణం, అన్ని రకాల క్రీడల్లో శిక్షణ, పాఠశాలల్లో లైబ్రరీ, మినరల్ వాటర్, డిజిటల్ టివిల ద్వారా విద్యా బోధన, పాఠశాలల కమిటీల ద్వారా పాఠశాలలకు కావలసిన వసతుల కల్పన, అమ్మ ఆదర్శ పాఠశాల నిధుల ద్వారా విద్యార్థులకు అన్ని సౌక్యాలు, ఏర్పాటు చేయడం జరిగిందని, ఇవన్నీ కూడా అన్ని గ్రామాలల్లోని విద్యార్థులంతా, తల్లిదండ్రులంతా ఉపయోగించుకొని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 3 సంవత్సరాల నుండి 5 సంవత్సరాల చిన్నారులందరినీ అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించాలని, అంగన్వాడి కేంద్రాలకు ప్రభుత్వం చిన్నారులందరికీ బలవర్ధకమైన పౌష్టికాహారాలను సరఫరా చేయడం జరుగుతుందని, వీటిని చిన్నారుల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవలని కోరారు. జూన్ 6 నుండి 19 వరకు జరుగు బడి బాట కార్యక్రమాలకు గ్రామస్థులు, విద్యార్థులు, తల్లిదండ్రులు సహకరించి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచాలని కోరారు. 12వ తేది వరకు ర్యాలీలు, ఇంటింటి ప్రచారం, 13న ప్రతి గ్రామంలో గ్రామ విద్యా సభలు, 15వ తేది నుంచి పాఠశాలల్లో స్వాగత దినోత్సవాలు, పండుగ వాతావరణం కల్పించాలని, సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించాలని, 16వ తేది బాలికల దినోత్సవం నిర్వహించాలని, 17, 18 తేదీలలో విద్యార్థులందరినీ ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించే కార్య క్రమం నూటికి నూరు శాతం ముగియాలని, డిజిటల్ తరగతులపై అవగాహన కల్పించాలని, 19వ తేది క్రీడా దినోత్సవం నిర్వహించాలని అన్నారు. బడి బాట కార్యక్రమాలన్నీ విజయవంతం అయ్యేందుకు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామస్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, అన్ని శాఖల అధికారులు, సిబ్బంది, పాఠశాలల కమిటీల సభ్యుల సహాయ సహకారాలు తీసుకొని బడి బాట కార్యక్రమాలను విజయవంతం చేసి అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య నిండుగా ఉండే విధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో ఎంఈవో భూక్య సైదానాయక్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పాఠశాలల కమిటీల సభ్యులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, అంగన్వాడి కేంద్రాల టీచర్లు, ఆయాలు, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పొట్టేవానితండా పాఠశాలలో బడిబాట కార్యక్రమం

పెద్దవూర, జూన్ 7 ప్రభాతవార్త:




మండలంలోని పొట్టేవానితండా పాఠశాలలో శుక్రవారం బడిబాట కార్యక్రమంలో భాగంగా చిన్నారులతో, తల్లిదండ్రులతో, అమ్మ ఆదర్శ పాఠశాలలో కమిటీ చైర్మన్ రమావత్ విజయదస్రు, పాఠశాల ఉపాధ్యాయులు ఇరుమాది పాపిరెడ్డిలు గ్రామంలో గడప గడపకు తిరుగుతూ బడి ఈడు పిల్లలను మన ఊరి బడిలో చేర్పించవలసిందిగా కోరారు. ప్రభుత్వ బడిలో ఉన్న సౌకర్యాలు, ఉచిత వసతుల గురించి తల్లిదండ్రులకు వివరించారు. పెద్దవూరలో బడిబాట కార్యక్రమంలో ఏటీడీవో కె.లక్ష్మారెడ్డి, కొల్లు బాలకృష్ణ బడిఈడు పిల్లలను బడిలో చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు.

## ఏఐటీఎఫ్ కరపత్రాల ఆవిష్కరణ

ఇల్లందు,అర్బన్,జూన్, ప్రబాతవార్త6



కొత్తగూడెంలో ఈ నెల 9న నిర్వహించే ఆల్ ఇండియా ట్రైబల్ వెల్ఫేర్ సదస్సుకు సంబంధించిన కరపత్రాలను శుక్రవారం మండలంలోని వేములవాడ,ధనియాలపాడు తదితర గ్రామాల్లో ఆవిష్కరించి సదస్సును విజయవంతం చేయాలని ప్రచారం చేశారు.ఈ సందర్భంగ ఆల్ ఇండియా ట్రైబల్ వెల్ఫేర్ ఫోరంనాయకురాలు కల్తీ సుభద్ర మాట్లాడుతూ,ఆదివాసీల సంపదైన అడవిని ఆదివాసీలకు కాకుండ కార్పొరేట్ సంస్థలకు దోచిపెట్టేందు కేంద్ర ప్రభుత్వం కుట్రపన్నుతుందని దీన్ని అడ్డుకోవాలంటే ఆదివాసీల ఐక్యత తప్పనిసరి అన్నారు.ఆడవుల్లోని విలువైన సంపదను దోచుకునేందుకు కుట్ర జరుగుతుందన్నారు.ఇందులోభాగంగ మోడి ప్రభుత్వం చత్తీస్గడ్,ఒ డిస్సా,బిహార్,జార్ఖండ్ రాష్ట్ర అడవుల నుంచి ఆడవిబిడ్డలైన ఆదివాసీలను తరిమివేసేందుకు కుట్ర చేస్తుందన్నారు.దీన్ని అడ్డుకునేందుకు ఆదివాసీలందు ఐక్యంకంగా ఉండాలన్నారు.

## ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో తీన్మార్ మల్లన్న ఘన విజయం

పాల్వంచ, జూన్ 7 - ప్రభాతవార్త:



నల్గొండ - ఖమ్మం - వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో విజయం సాధించిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు డీసీఎంఎస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకుడు కొత్వాల శ్రీనివాసరావు శుభాకాంక్షలు తెలిపారు. ఆయనకు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చాన్ని అందించారు. మల్లన్న గెలుపు కోసం ఓట్లు వేసిన పట్టభద్రులందరికీ ధన్యవాదాలు తెలిపారు.

## మిషన్ భగీరథ మొబైల్‌యాప్‌పై అవగాహన సమావేశం

తుంగతుర్తి, జూన్ 7 ప్రభాతవార్త:



తుంగతుర్తి మండలంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్‌లో మిషన్ భగీరథ మొబైల్ యాప్‌పై అవగాహన సమావేశం తుంగతుర్తి నియోజకవర్గ స్థాయిలోని అందరూ పంచాయతీ కార్యదర్శులకు, మల్టీపర్పస్ వర్కర్లకు, అంగన్‌వాడీలకు నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో టీవోటీ పెన్‌పహాడ్ ఎంపీడీవో, తుంగతుర్తి ఎంపీడీవోలు మొబైల్ యాప్‌పై అవగాహన కల్పించారు. నియోజకవర్గంలోని ఎంపీడీవోలు, ఎంపీవోలు, ఈ పంచాయతీ ఆపరేటర్లు పాల్గొన్నారు.

## బైక్, అటో ఢీ: అరుగురికి గాయాలు -ఇద్దరికి తీవ్రగాయాలు

మిర్యాలగూడ, జూన్ 7 ప్రభాతవార్త






బైక్ అటో ఢీకొనగా అరుగురికి గాయాలు కాగా అందులో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉన్న సంఘటన నల్లగొండజిల్లా మిర్యాలగూడ మండలం తుంగపాడ్‌వద్ద కోదాడ-జడ్చర్ల హైవేపై శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. స్థానికులు, రూరల్ పోలీసులుతెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. చిట్యాలకు చెందిన ఇటికాల రాకేష్ తన చెల్లెలు పెళ్లి కార్డులను తన బంధువైన మిర్యాలగూడ పట్టణంలోని రామచంద్రగూడెంకు చెందిన దర్శనం నవీన్‌తో కలిసి బైక్‌పై నిడమనూరు వెళ్లి పెళ్లి కార్డులను ఇచ్చేసి తిరుగుప్రయాణమయ్యారు. ఇదే క్రమంలో మిర్యాలగూడ నుండి త్రిపురారం వైపు వెళ్తున్న అటో ఎదురెదురుగా వస్తున్న బైక్ ఢీ కొట్టుకున్నాయి. ఈ ప్రమాదంలో బైక్‌పై ఉన్న రాకేష్, నవీన్‌లతో పాటు మిర్యాలగూడ పట్టణంలోని శాంతినగర్‌కు చెందిన అటో డ్రైవర్ శివకు తీవ్రగాయాలు కాగాఅదే అటోలో ప్రయాణిస్తున్న త్రిపురారం వాసులు దండమళ్ల అశోక్, వంశీలకు స్వల్ప గాయాలు కాగా స్థానికులు క్షతగాత్రులను మిర్యాలగూడ ప్రభుత్వ అసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. రాకేష్, నవీన్, శివల పరిస్థితి విషమంగా ఉన్నట్లు డాక్టర్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు మిర్యాలగూడ రూరల్ ఎఎస్ఐ గిరి తెలిపారు.

## తుంగతుర్తి వార్త

తిరుమలగిరి, మోత్కూర్, శాలిగౌరారం, అడ్డగూడూరు, నాగారం

## కాంగ్రెస్ నాయకుడు ధర్మయ్య మృతి

### -నివాళులర్పించిన డిసిసి అధ్యక్షుడు శంకర్ నాయక్

వేములపల్లి ప్రభాతవార్త:



వేములపల్లి మండల కేంద్రంలోని హరిజన వాడకు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు దైద ధర్మయ్య మృతి చెందడం జరిగింది. స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న డీసీసీ అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ శుక్రవారం ధర్మయ్య మృతదేహంపై పూలమాలలు వేసి మూడు రంగుల జెండా కప్పి నివాళులార్పించారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ మత్స్య సహకార సంఘ చైర్మన్ పందిరి శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ రావు ఎల్లారెడ్డి, మాజీ పీఎస్ చైర్మన్ బండి మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు పుట్టల పెద్ద వెంకన్న, ఎస్సి సెల్ మండల అధ్యక్షుడు పుట్టల కొమ్ము వెంకన్న, పాస్టర్ పుట్టల గిద్యోన్, ఎన్ఎస్‌యుఐ నాయకుడు బొంగర్ల వినోద్, కాంగ్రెస్ నాయకులు దైదగిరి మాతంగి, చంటిదైద శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## చామలను మర్యాదపూర్వంగా కలిసిన మోత్కూర్ కాంగ్రెస్ నేతలు

మోత్కూర్,ప్రభాతవార్త:



ఇటీవల పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపొందిన భువనగిరి పార్లమెంట్ సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డిని శుక్రవారం మోత్కూర్ కాంగ్రెస్ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మోత్కూర్ కాంగ్రెస్ నాయకులు పైళ్ల సోమిరెడ్డి, వంగాల సత్యనారాయణ, అగమాటి రామ్ రెడ్డి, గోరుపల్లి సంతోష్ రెడ్డి, పైళ్ల నర్సిరెడ్డి, కారుపోతుల వెంకట్ గౌడ్, పురుగుల నర్సింహ, తండా సత్తయ్య, కారుపోతుల శ్రీనివాస్, ఎండీ.సమీర్, గణగాని అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయ పునర్నిర్మాణానికి విరాళం

పాల్వంచ రూరల్, జూన్ 7 - ప్రభాతవార్త:

మండలంలోని కేశవాపురం - జగన్నాథపురం గ్రామంలో వెలిసిన పెద్దమ్మతల్లి ఆలయం పునర్నిర్మాణానికి పాల్వంచ టీచర్స్ కాలనీకి చెందిన అమ్మవారి భక్తులు పోటు ప్రకాశరావు, వాణి దంపతులు రూ.10,116 విరాళం అందజేశారు. పూజల అనంతరం అర్చకులు ఆశీర్వచనంతో పాటు అమ్మవారి శేషవస్త్ర ప్రసాదాలను అందజేశారు.

# గ్రూప్-I పరీక్ష నిర్వహణ నిబంధనలు పకడ్బందీగా అమలుచేయాలి

## -జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

గ్రూప్-1 పరీక్ష నిర్వహణను పక్కాగా నిర్వహించాలని, నిబంధనలను పకడ్బందీగా అమలుచేయాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్‌కుమార్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్‌మెంట్ ఆఫీసర్స్, ఫ్లయింగ్‌స్క్వాడ్ అధికారులు, ఐడెండిఫికేషన్ ఆఫీసర్స్, బయోమెట్రిక్ ఆఫీసర్లకు గ్రూప్-1 పరీక్ష నిర్వహణపై పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా మాస్టర్ ట్రైనర్ రామరాజు శిక్షకులతో అవగాహన కల్పించారు. ఈసందర్భంగా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ మాట్లాడుతూ టీజీపీఎస్‌సీ ద్వారా జిల్లాలో ఈనెల 9వ తేదీ ఆదివారం నిర్వహించబడుతున్న గ్రూప్-1 పరీక్షలను పటిష్టంగా నిర్వహించాలని, పరీక్షా కేంద్రాలలో అన్నివసతులు కల్పించాలని ఆదేశించారు. చీఫ్ సూపరింటెండెంట్లు సీసీకెమెరాల పర్యవేక్షణలో పరీక్ష నిర్వహణను చేపట్టాలన్నారు. ఒక గదిలో 24మంది పరీక్ష రాసేందుకు నిబంధన ఉన్నందున కేంద్రాలలో ఏర్పాట్లు పరిశీలించాలన్నారు. ఆడ, మగ అభ్యర్థులకు విడివిడిగా తనిఖీ ఏర్పాట్లు చేయాలన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం ఒకరోజులో 3నుంచి ఐదు పరీక్షా కేంద్రాలు తనిఖీ చేయవచ్చునని, ఆ విధంగా యాక్షన్‌ప్లాన్ రూపొందించుకోవా లన్నారు. ఐడెంటిఫికేషన్ ఆఫీసర్లు ఐడీ కార్డులతో విద్యార్థుల హాల్‌టికెట్లను క్షుణ్ణంగా పరిశీలించాలని, పరీక్షా కేంద్రాలలో చీఫ్ సూపరింటెండెంట్‌కు తప్ప మరెవ్వరికీ మొబైల్ ఫోన్లకు అనుమతి లేదన్నారు. పరీక్ష రాసే అభ్యర్థులు కొన్ని సూచనలు, జాగ్రత్తలు పాటించాలని తెలియచేస్తూ 14పరీక్షా కేంద్రాలలో 3,697మంది అభ్యర్థులు హాజరవుతున్నారని, ఉదయం 10.30గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు పరీక్ష జరుగుతుందని తెలిపారు. హాల్‌టికెట్ డౌన్‌లోడ్‌లో అనుమానాలను నివృత్తి పరిచేందుకు హెల్ప్‌లైన్ 9866011608నంబర్ అందుబాటులో ఉంటుందని, ఫోన్‌చేసి సంప్రదించవచ్చునన్నారు. హాల్ టికెట్‌ను టీజీపీఎస్‌సీ వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాలని, హాల్‌టికెట్‌ను ఏ4సైజ్ పేపర్‌లో ప్రింట్ తీసుకోవాలని తెలిపారు. హాల్‌టికెట్‌లోని నిర్దేశిత స్థలంలో అభ్యర్థి లేటెస్ట్ ఒరిజినల్ పాస్‌పోర్టు సైజ్ ఫోటోను అతికించాలని, అభ్యర్థులు పరీక్ష హాలుకు హాల్‌టికెట్‌తోపాటు ప్రభుత్వ గుర్తింపు కార్డులైన ఆధార్‌కార్డు, పాస్‌పోర్ట్, పాన్‌కార్డ్, ఓటరు ఐడీకార్డు ఇతర ప్రభుత్వ ఫోటో గుర్తింపు కార్డులలో ఏదో ఒకటితోపాటు బ్లూ/ బ్లాక్ బాల్‌పాయింట్ పెన్‌ను తప్పనిసరిగా తీసుకెళ్లాలని, ఒకవేళ హాల్‌టికెట్‌లో ఫోటో సరిగా ముద్రణ



కాకపోయినా లేదా కనిపిం చకపోయినట్లయితే అభ్యర్థి గెజిటెడ్ అధికారి లేదా అభ్యర్థి చివరగా చదివిన సంస్థ ప్రిన్సిపాల్ చేత ధ్రువీకరించబడిన మూడు పాస్టపోర్టు సైజు ఫోటోలను అండర్‌టేకింగ్ ఫామ్ టీజీ.పీఎస్‌సి వెబ్‌సైట్‌లో ఉన్న ఫార్మాట్‌తో పాటుగా తీసుకరావాలన్నారు. ఫోటోలు, అండర్‌టేకింగ్ ఫామ్‌ను పరీక్ష హాల్‌లోని ఇన్విజిలేటర్‌కు సమర్పించినట్లయితే అభ్యర్థి పరీక్షకు అనుమ తించబడుతారని, లేనట్లయితే అభ్యర్థి పరీక్షహాల్‌లోకి అనుమ తించబడరని తెలిపారు. అభ్యర్థులు పరీక్ష సమయం నుంచి పరీక్ష పూర్తయ్యేవరకు పరీక్ష హాల్ నుంచి బయటకు వెళ్లేందుకు అనుమతించబడరని, పరీక్ష హాలును వదిలి వెళ్లే ముందు అభ్యర్థి ఓఎంఆర్ ఆన్సర్ షీట్‌ను ఇన్విజిలేటర్‌కు అందచే యాలన్నారు. బయోమెట్రిక్ ఇన్విజిలేటర్ ద్వారా అభ్యర్థి తన బయోమెట్రిక్‌ను క్యాప్చర్ చేసే వరకు పరీక్ష హాల్‌నుంచి బయటకు అనుమతించబడరని, అభ్యర్థి ఎవరైనా తన బయోమెట్రిక్‌ను ఇవ్వకపోతే వారి ఓఎంఆర్ ఆన్సర్‌షీట్ మూల్యాంకణం చేయబడదని తెలిపారు. చేతులకు మెహంది, టాటూలతో పరీక్షకు వెళ్లకూడదని, ఒకవేళ ఉంటే బయోమెట్రిక్ చేయుటకు తంబ్ ఇంప్రెషన్ పడకపోవచ్చునని తెలిపారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు షూస్, సాక్స్ ధరించరాదని, కేవలం చెప్పులు మాత్రమే ధరించాలని, పరీక్ష కేంద్రంలోనికి ప్రవేశించడానికి ఉదయం 9గంటల నుంచి 10గంటల వరకు అనుమతి ఉంటుందని, ఉదయం 10గంటల తరువాత పరీక్ష హాలులోనికి అనుమ తించబడరని, పరీక్ష కేంద్రం మెయిన్‌గేట్ మూసివేయబడుతుందన్నారు. పరీక్ష కేంద్రంలో తాగునీరుసౌకర్యం, వైద్యశిబిరం వంటివి ఏర్పాట్లు చేయించా లని అధికారులకు సూచించారు. పరీక్షరాసే అభ్యర్థుల సౌలభ్యం కోసం సమయాన్ని తెలిపేందుకు ప్రతీ అరగంటకు హెచ్చరిక బెల్ మోగించబడుతుందని అభ్యర్థులు గమనించాలన్నారు. కార్యక్రమంలో జడ్పీ సీఈవో అనిల్‌కుమార్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, డీఆర్‌డీఏ పీడీ ముగులప్ప, జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య

## - విద్యార్థులకు అందుబాటులోకి పాఠ్య నోటుపుస్తకాలు
## - పుస్తకాల పంపిణీ కేంద్రం పరిశీలించిన డీఈవో

*జనగామ టౌన్, ప్రభాతవార్త :*

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం అన్నిరకాల చర్యలు తీసుకున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి కె.రాము అన్నారు. శుక్రవారం జిల్లాకేంద్రంలోని వీవర్‌నకాలనీలో గల ప్రభుత్వ పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్కుల డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని జిల్లా విద్యాధికారి కె.రాము సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా డీఈవో రాము మాట్లాడుతూ ఇప్పటివరకు జిల్లా వ్యాప్తంగా ఉన్న మండల కేంద్రాలకు, పాఠశాలలకు పంపిణీ అయిన పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్కుల వివరాలను ఎన్టీబుక్స్ మేనేజర్ సంపత్‌ను అడిగి తెలుసుకున్నారు. అలాగే త్వరితగతిన పూర్తిస్థాయిలో పాఠ్యపుస్తకాలు, నోట్‌పుస్తకాలు పాఠశాలలకు చేరుకునేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు 2,29,630పాఠ్యపుస్తకాలు అవసరమని గుర్తించినట్లు తెలిపారు. అందుకు గాను ఇప్పటివరకు 2,03,300పాఠ్యపుస్తకాలు జిల్లాకు వచ్చా యని, ఇంకా 26,330పాఠ్యపుస్తకాలు రావాల్సి ఉందన్నారు. జిల్లా కేంద్రానికి వచ్చిన పాఠ్యపుస్తకాలలో ఇప్పటివరకు మండలకేంద్రాల వరకు 1,27,581 పాఠ్యపుస్తకాలు, అదేవిధంగా పాఠశాలల వరకు 75,268 పాఠ్యపుస్తకాలు చేర వేసినట్లు తెలిపారు. అలాగే జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యా ర్థులందరికి సరిపడా నోట్ పుస్తకాలు అందుబాటులో



ఉన్నా యన్నారు. అవసరమైన 2,02,653 నోట్‌పుస్తకాలు జిల్లా కేంద్రా నికి వచ్చాయని, మండలకేంద్రం, పాఠశాలలకు 2,02,653 నోట్‌పుస్తకాలను సరఫరా చేస్తున్నట్లు వివరించారు. పాఠశాలల పునః ప్రారంభం కాగానే విద్యార్థులందరికి ఉచితంగా పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలతో పాటు అవసరమైన తరగతులకు వర్క్‌నోట్ బుక్కులు కూడా ఇవ్వ నున్నట్లు తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల్లోనే తమ పిల్లలను చేర్పిం చాలని కోరారు. ప్రస్తుతం జిల్లాలో నిర్వహిస్తున్న బడిబాట కార్యక్రమంలో ప్రతీ ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. అనంతరం వీవర్స్‌కాలనీలోని ప్రభుత్వ పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాలల పథకం కింద నిర్వహించిన పనులను ఆయన పర్యవేక్షించారు. ఈకార్యక్రమంలో డీసీఈబీ సెక్రటరీ చంద్రభాను, ఏసీజీఈ రవికుమార్, నోడల్ అధికారి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# రెడ్డిల సంక్షేమానికి కృషి : ఎమ్మెల్యే

*తొర్రూరు,జూన్ 07,ప్రభాతవార్త*

స్థానిక లైన్స్ భవన్‌లో రెడ్డి సంక్షేమ పరివార సేవా సొసైటీ 12వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు.శుక్రవారం స్థానిక లైన్స్ భవన్‌లో బ్రహ్మానంద రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశానికి స్థానిక ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైనటువంటి బాడిచే ప్రమాణ స్వీకారం చేయించారు.నూతన అధ్యక్షులుగా ముద్దం విక్రమ్‌రెడ్డి ప్రధాన కార్యదర్శిగా ఈదులకంటి సత్యనారాయణ రెడ్డి కోశాధికారిగా వెన్నం రవీందర్ రెడ్డి ఉపాధ్యక్షులు కొండం నరసి ంహ రెడ్డి వల్లపు రెడ్డి సుధీర్ రెడ్డి సహాయ కార్యదర్శులుగా తీగల ఉపేందర్‌రెడ్డి,కొత్త చంద్రశేఖర్ రెడ్డి సమాయ కోశాధికారిగా రావుల అనిల్ రెడ్డి సొంటిరెడ్డి భాస్కర్ రెడ్డిలను ప్రమాణం చేయించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ రెడ్డి సంక్షేమ పరివార్ సేవా సొసైటీ 12 సంవత్సరాలుగా అనేక సహాయ కార్యక్రమాలు చేస్తూ పేద రెడ్డి రైతులకు టార్ పాలిన్స్ పవర్ స్ప్రేయర్లు ప్రమాదంలో చని పోయిన వారికి ఆర్థిక సహాయం పేద విద్యార్థులకు స్కాలర్ షిప్స్ లాంటివి చాలా గొప్ప విషయం అన్నారు.ఈ సంద



ర్భంగా ప్రభుత్వం తరపున నా తరపున ఏమైనా అవస రముంటే తప్పనిసరి సహాయం చేస్తానని మాట ఇచ్చారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్స్ కాందాడి అచ్చిరెడ్డి ముద్దం మహబూబ్ రెడ్డి,సూరం ఉపేందర్‌రెడ్డి, అనంతరెడ్డి, హనుమాన్లు దేవేందర్ రెడ్డి,ఎక్కటి నాగిరెడ్డి, మరియాల నరేందర్ రెడ్డి, రఘునాథరెడ్డి, మిరయాల సతీష్‌రెడ్డి, కాల్సాని సంపత్ రెడ్డి, వెంకటరెడ్డి, వినోద్ రెడ్డి,పల్ల వేణుమాధవ్ రెడ్డి,కొండం అశోక్ రెడ్డి,ముద్దం వీరారెడ్డి, కాల్సని అశోక్ రెడ్డి,కాందాడి అశోక్ రెడ్డి,కేతిరెడ్డి,నరేష్ రెడ్డి పాల్గొన్నారు.

# రొడ్డుపై చెట్టు విరిగిపడి అంతరాయం

*ఇనుగుర్తి, ప్రభాతవార్త*

మండల కేంద్రం నుండి చిన్నముప్పారం వెళ్ళే దారిలో గురువారం వీచిన ఈదురు గాలులతో కురిసిన వర్షానికి రొడ్డుపై చెట్టు విరిగిపడటంతో వాహాన దారులకు తీవ్ర అంత రాయం కలిగింది. విషయం తెలుసుకుని అధికారులు స్పందించడంతో ప్రజలకు ఇబ్బందులు తొలగాయి.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే గుణాత్మక విద్య

## ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్

*నడికూడ,ప్రభాతవార్త:*



ప్రభుత్వ పాఠశాలల్లోనే గుణాత్మక విద్య ఉంటుందని చర్లపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అచ్చ సుదర్శన్ పెర్కొన్నారు.చర్లపల్లి గ్రామంలో బడి బాట కార్యక్రమం నిర్వహించారు.గ్రామంలో హైండ్‌మైక్‌తో ఇంటి ంటికి తిరుగుతూ ప్రభుత్వ పాఠశాల విద్య యొక్క ప్రాముఖ్యతను తల్లిదండ్రులకు తెలియజేస్తూ విద్యార్థుల అడ్మిషన్‌లను నమోదు చేయడం జరుగుతుంది.ప్రభుత్వ పాఠశాలలోనే గుణాత్మక విద్య ఉంటుందని ప్రైవేట్ పాఠశాలలో విద్యార్తులపై పెట్టే ఖర్చును పొదుపు చేసినట్లయితే అది వారి ఉన్నత చదువులకు ఉపయోగపడుతుందని తెలిపారు.మన ఊరు మన బడి కార్యక్రమం ద్వారా ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో అన్ని సదుపాయాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు అంగన్వాడి టీచర్లు లక్ష్మి,సంధ్య,సరిత,మంజుల విద్యార్థిని,విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# జిల్లాలో అందుబాటులో అన్నిరకాల పంటల విత్తనాలు

## - జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వినోద్‌కుమార్

*జనగామ టౌన్, జూన్ 7 ప్రభాతవార్త :*



జిల్లాలో అన్నిరకాల పంటల విత్తనాలు అందుబాటులో ఉన్నాయని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వినోద్‌కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా వానాకాలం సీజన్‌కు గాను మొత్తం 3.25లక్షల పత్తిప్యాకెట్లు అవసరం అవుతాయని అంచనా వేయగా ఇప్పటికే వివిధ రకాల ప్యాకెట్లు మూడు లక్షల వరకు అందుబాటులోకి రాగా, దాదాపు 1.25లక్షల ప్యాకెట్లను రైతులు కొనుగోలు చేసినట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం 1.75లక్షల ప్యాకెట్లు మార్కెట్‌లో అందుబాటులో ఉన్నాయన్నారు. అదేవిధంగా వరీ, కందులు, మొక్కజొన్నలు, ఇతర అన్నిరకాల పంటల విత్తనాలు రైతులకు సరిపోను అందుబాటులో ఉన్నాయని వివరించారు. ఎరువులు కూడా యూరియా 20,700మెట్రిక్ టన్నులు, డీఏపీ 1,350మెట్రిక్ టన్నులు, కాంప్లెక్స్ ఎరువులు 5,400మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

# నేడు లోక్ అదాలత్

*వరంగల్ క్రైం, ప్రభాతవార్త :*

జాతీయ లోక్‌అదాలత్ ఆదేశాల మేరకు శనివారం వరంగల్, హనుమకొండ కోర్టులో లోక్ అదాలత్ నిర్వహించనున్నారు. ఉదయం 10 గంటలకు వరంగల్, హనుమకొండ జిల్లాల ప్రధాన న్యాయమూర్తులు, జిల్లాల న్యాయసేవాధికార సంస్థ చైర్మన్లు బీవీ.నిర్మలా గతాంబ, సీహెచ్. రమేష్‌బాబులు లోక్ అదాలత్‌ను ప్రారంభిస్తారు. కక్షిదారులు ఉభయుల అంగీకారంతో తమ కేసులను లోక్ అదాలత్‌లో రాజీచేసుకోవచ్చునని తెలిపారు. వివరాలకు సంబంధిత కోర్టులో సంప్రదించవచ్చుని చెప్పారు.

# విత్తనాల కొరత సృష్టిస్తే బాధ్యులపై చర్యలు తప్పవు

జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే



భువనగిరి ప్రభాతవార్త:

వానాకాలం సాగుకు సంబంధించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విత్తనాలు, ఎరువుల పంపిణీ పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే వ్యవసాయ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన వ్యవసాయ అధికారులతో వానాకాలం సాగుకు సంబంధించి కావలసిన విత్తనాలు, ఎరువుల సరఫరా, పంపిణీపై సమీక్షించారు. జిల్లాలో 2 లక్షల 85వేల ఎకరాలలో వరి పంట, ఒక లక్షా 35వేల ఎకరాలలో పత్తి పంట, 8500 ఎకరాలలో కంది పంట, 22,350 ఎకరాలలో ఇతర పంటల సాగు అంచనా ఉన్నందున అందుకు సంబంధించి పక్కా కార్యాచరణతో విత్తనాలు అందించాలని, అలాగే జూలై, ఆగస్టు మాసాలలో ఎరువుల అవసరం ఎక్కువ ఉంటున్నందున రైతులకు ఇబ్బందులు లేకుండా ముందే కావలసిన ఎరువులను సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఇప్పటి వరకు 78,884 పత్తి విత్తనాల పాకెట్స్ అమ్మడం జరిగిందని, 73,744 పత్తి విత్తనాల ప్యాకెట్స్ అందుబాటులో ఉన్నాయని, అలాగే ఎరువులకు సంబంధించి 3449 మెట్రిక్ టన్నుల యూరియా, 710 మెట్రిక్ టన్నుల డిఎపి, 2665 మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్, 251 మెట్రిక్ టన్నుల పొటాష్, 120 మెట్రిక్ టన్నుల సూపర్ ఫాస్పేట్ అందుబాటులో ఉన్నాయని, క్షేత్రస్థాయిలో రైతులకు విత్తనాల కొనుగోళ్లపై అవగాహన కల్పించాలని, రైతులు లైసెన్స్ డీలర్ల వద్ద మాత్రమే కొనాలని, అందుకు సంబంధించి బిల్లులు తప్పనిసరిగా తీసుకోవాలని, బిల్లులు, విత్తన ప్యాకెట్ల కవర్లు సీజన్ వరకు భద్రపరచుకోనేలా అవగాహన కలిగించాలని, అలాగే అంతర పంటలు వేసుకునేలా ప్రోత్సహించాలని సూచించారు. విత్తన డీలర్ల షాపులలో రిజిష్టర్లు తనిఖీ చేయాలని, ప్రతిరోజూ జరిగే స్టాక్, అమ్మకాల వివరాలను పరిశీలించాలని, రైతులకు సహాయకారిగా క్షేత్రస్థాయిలో సలహాలు, సూచనలు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అనూరాధ, జిల్లా మార్క్ ఫెడ్ అధికారి జ్యోతి, వ్యవసాయ శాఖ ఎడిఎలు దేవ్ సింగ్, వెంకటేశ్వరరావు, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

# అక్రమార్కుల గుండెల్లో పరిగెడుతున్న రైళ్ళు

### ఇరిగేషన్ శాఖను కుదిపేసిన వార్త కథనాలు

### అక్రమార్కులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఇరిగేషన్ ఎస్ఈ ఆదేశం

### రంగంలోకి దిగనున్న అధికార యంత్రాంగం

**వార్త ప్రభావం**




భువనగిరి, ప్రభాతవార్త :

జిల్లాలో చెరువు, కుంట శిఖం భూములను రియలేస్టేట్ గుప్పిట్లో బందీ అయిన భూములపై ప్రభాతవార్త ఇటీవల వరుసక కథనాలతో అనేక కథనాలను వెలుగులోకి తెచ్చింది. ఈ నెల 2న "రియల్టర్ల గుప్పిట్లో చెరువు శిఖం భూములు", అదేవిధంగా ఈ నెల 3న తవ్విన కొద్ది చెరువుల ఆక్రమణలు" శీర్షికలతో వార్త పత్రికలో ప్రచురితమైన ప్రత్యేక కథనాలు ఇరిగేషన్ శాఖను కుదిపేసినట్లు అయింది. యాదాద్రి జిల్లా పరిధిలోని కీలకమైన చెరువులు, కుంటలు, కబ్జాదారుల ఆక్రమణలకు గురికావడమే కాకుండా జిల్లా కేంద్రంలోని ఊరచెరువు, వడాయిగూడెం ఊరచెరువు పూర్తిగా ఆక్రమణ గురి అవ్వడమే కాకుండా కొంతమంది రియలేస్టేట్‌లు ఏకంగా అనధికారిక వెంచర్లను నిర్వహిస్తూ దర్జాగా ఆక్రమణలకు గురి చేస్తున్నారు. ఈ విషయంపై సమగ్ర వివరాలతో ప్రభాతవార్త వరుస కథనాలతో వెలుగులోకి తేవడంతో ఇరిగేషన్ శాఖ సూపరింటెండెంట్ ఆఫ్ ఇంజనీర్ వీ.శ్రీనివాస్ సమగ్ర విచారణ జరిపి అక్రమార్కులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలంటూ క్షేత్రస్థాయిలోని అదికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఇదిలా ఉంటే జిల్లా కేంద్రంలోని నడిబొడ్డున ఉన్న కోట్లాది రూపాయలు విలువ చేసే చెరువు శిఖం భూములను అన్యాక్రాంతం చేయడంతో పాటు దర్జాగా బీటీ రోడ్లు, విద్యుత్ సౌకర్యం, సైడ్ డ్రైన్‌ల నిర్మాణాలను ఏర్పాటు చేస్తూ అమాయక ప్రజలకు ప్లాట్లను అంటగడుతూ కోట్లాది రూపాయలను గుంజుతూ నట్టేట ముంచుతున్న వైనాన్ని వార్త కథనాలు వెలుగులోకి తెస్తున్నా క్షేత్రస్థాయిలోని అధికారులు స్పందించకపోతుండడంతో రియల్టార్‌ల వ్యవహారంపై ప్రభాతవార్త వరుస కథనాలకు శ్రీకారం చుట్టింది. విలువైన చెరువు శిఖం భూములను కబ్జా చేయడంతో పాటు రియల్టర్‌లు అనధికారిక వెంచర్లను నిర్వహిస్తున్న బాధ్యులపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలంటూ ఎస్ఈ క్షేత్రస్థాయిలోని అధికారులకు ఆదేశాలు జారీ చేసిన సమాచారం తెలుసుకున్న అక్రమార్కుల గుండెల్లో రైళ్ళు పరిగెడుతున్నాయి. ఇదిలా ఉండగా ... రెవెన్యూ డివిజన్ సమీపంలోనే ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురవుతున్న సంబంధిత అధికారులు అటు వైపు దృష్టి సారించకపోవడం గమనార్హం. కేవలం ఇరిగేషన్ అదికారులు దృష్టి సారిస్తే తప్ప రెవెన్యూ అధికారులు మాత్రం చెరువు, కుంట చెరువు శిఖం ఆక్రమణకు గురవుతున్న సంఘటనలపై దృష్టి సారించకపోతున్న తీరు పట్ల అనేక అనుమానాలు తీవిస్తున్నాయి. పరిస్థితి యాదాద్రిజిల్లా పరిధిలోని రామన్నపేట, చౌటుప్పల్, మోట కొండూర్, మోత్కూరు, ఆత్మకూరు(ఎం), గుండాల తదితర మండలాలలో సైతం చెరువు, కుంట శిఖం భూములు, కొంతమంది భూస్వాములు, రియలేస్టేట్ వ్యాపారులు ఆక్రమణలకు పాల్పడుతున్న అటు ఇరిగేషన్ శాఖ, ఇటు రెవెన్యూ శాఖ దృష్టి సారించకపోతున్న తీరు పట్ల స్థానిక వ్యవసాయ రైతాంగం దుమ్మెత్తి పోస్తుంది. ఇదిలా ఉండగా భువనగిరి మండల కేంద్రంలోని హన్మపురం రెవెన్యూ శివారులో సర్వే నెంబర్ 146 నుంచి, 149, 153లో ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అవుతున్నాయని, ఇరిగేషన్ శాఖ అధికారులు స్థానిక రెవెన్యూ అధికారులకు లిఖిత పూర్వకంగా నివేదికలు సమర్పించినా రెవెన్యూ అధికారులు మాత్రం ఏ మేరకు చలనం కలుగకపోవడం గమనార్హం. చెరువు, కుంట శిఖం భూములను కొంతమంది రియలేస్టేట్ వ్యాపారులు ఎల్‌టీఎల్ పరిధిలోని పట్టా భూములను ఆసరాగా చేసుకుని దర్జాగా నిబంధనలకు విరుద్ధంగా అనధికారిక వెంచర్లను నిర్వహిస్తూ అటువైపు సంబంధిత అధికారులు దృష్టి సారించకపోవడం వెనుక గల ఆరోపణలు లేకపోలేదు. భువనగిరి జిల్లా కేంద్రంలోని ఊరచెరువు, వడాయిగూడెం గ్రామంలో ఊరచెరువుల్లో అక్రమ కట్టడాలను తొలగించాల్సి దిందేనని ఇరిగేషన్ శాఖ సూపరింటెండెంట్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేయడంతో సోమవారం నాడు ఆక్రమణలను తొలగించేందుకు సమాయత్తం అవుతున్నారు. దీంతో నిబంధనలను తుంగలో తొక్కుతూ పట్టా భూములను అడ్డం పెట్టుకుని చెరువు శిఖం భూములను దారాదత్తం చేసుకుంటున్న రియలేస్టేట్ వ్యాపారుల గుండెల్లో రైళ్ళు పరిగెడుతున్నాయి.








## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం

మఠంపల్లి జూన్ 7 ప్రభాతవార్త



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహ స్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహ స్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణ తంతు కార్యక్రమాన్ని వందలాది మంది భక్తుల నడుమ అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు స్వామి వారికి గరుడ వాహన సేవ నిర్వహించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రా మాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణ చార్యులు, లక్ష్మినర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## డిగ్రీలో సీటు రాలేదని మనస్థాపం

### ఆత్మహత్యకు పాల్పడి విద్యార్థి మృతి

పెన్‌పహాడ్, 7జూన్, ప్రభాతవార్త:

ఇంటర్మీడియట్ ఎంపిసి గ్రూపులో పాసై డిగ్రీలో సీటు రాలేదని



మనస్తాపం చెంది విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని మెగ్య తండా ఆవాస గ్రామం రత్య తండా గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. ఎస్ఐ పెరిక రవీందర్ తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన భూక్య కృష్ణ పెద్ద కుమారుడు భూక్య రాహుల్ (18) ఇంటర్ పాసై డిగ్రీలో సీటు రాలేదని గత కొన్ని రోజులుగా మనస్తాపానికి గురై తల్లిదండ్రులు ఉపాధిహామీ పనులకు వెళ్లగా ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడి మృతి చెందాడు. ఉపాధిహామీ పని ముగించుకుని ఇంటికి వచ్చిన తల్లిదండ్రులు చూడగా తలుపులు వేసి ఉండటంతో కిటికీలో నుండి గమనించిన తల్లిదండ్రులు తలుపులను బలవంతంగా తెరచి చూడగా, అప్పటికే ఉరి వేసుకున్న రాహుల్ మృతి చెంది ఉన్నాడని తెలిపారు. మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి తరలించి , మృతుని తండ్రి కృష్ణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. రాహుల్ మృతితో తల్లిదండ్రులు, బంధువుల రోధనలు గ్రామస్తులను కంటతడి పెట్టించాయి, దీంతో గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి.